తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
30 వసంతాల వార్త 1996 2026

# పకడ్బందీగా సర్ కార్యక్రమం నిర్వహించాలి : కలెక్టర్



కుప్పం, జూన్ 10 ప్రభాతవార్త
సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక ఎం ఎం మహల్ లో బిఎల్ఓ లకు ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు ,ఓటర్ వివరాల మార్పులు, చేర్పులు, తొలగింపులు ,ఇంటింటి సర్వే నిర్వహణ, అర్హులైన ప్రతి ఓటర్ పేరు జాబితాలో ఉండేలా తీసుకోవాల్సి న చర్యలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా తయారీ సవరణ ప్రక్రియలో బిఎల్వోలు అత్యంత కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు ఎన్నికల సంఘం మార్గదర్శ కాల మేరకు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎంతో కీలకమన్నారు .క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరమైన సహకారాన్ని బిఎల్వోలు అందించి ఓటర్ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆదేశించారు .సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అత్యంత జాగ్రత్త జాగ్రత్తగా బి ఎల్ వోలు పనిచేయాలని కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మ మర్మత్ ఆదేశించారు .నిర్దేశిత గడువులోగా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో కుప్పం ఆర్డీవో షేక్ మొహమ్మద్ హుస్సేన్, బిఎల్వోలు పాల్గొన్నారు.

# మైనింగ్‌కు పూర్వవైభవం

- అక్రమ మైనింగ్ వ్యాపారులపై చర్యలు
- పెండింగ్‌లో వున్న దరఖాస్తులకు త్వరితంగా పరిష్కారం
- రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



కలెక్టరేట్‌లో మైనింగ్ సమస్యలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న రాష్ట్ర భూగర్భగనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర.

చిత్తూరు, జూన్ 10 ప్రభాతవార్త:
చిత్తూరు జిల్లాలో మైనింగ్‌ను అభివృద్ధి చేసి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయడంతో పాటు జిల్లాలోని క్వారీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర భూగర్భగనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జిల్లాలో నెలకొన్న మైనింగ్ సమస్యలపై ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, భూగర్భ గనుల శాఖ అధికారులు, వడ్డెర సంఘాల నేతలతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మైనింగ్ రంగం గత ఐదేళ్ళలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని, అనేక అసాధారణ జరిమానాలు, పరిపాలనా సమస్యలతో జిల్లాలో మైనింగ్ పరిశ్రమలు దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మైనింగ్ సమస్యలను పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుని గణనీయమైన వృద్ధిని సాధించడం జరిగిందన్నారు. రాష్ట్ర మైనింగ్ ఆదాయం ప్రస్తుతం 3 వేల కోట్ల రూపాయలకు చేరుకొని దాదాపు 40 శాతం వృద్ధి నమోదైందన్నారు. రాష్ట్రంలో లైమ్ స్టోన్, ఐరన్ ఓర్, బీచ్ శాండ్, మినరల్స్ వంటి ఖనిజ వనరుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. అలాగే అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ వున్న రేర్ ఎర్త్ మినరల్స్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక విధానంను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 12 బ్లాక్‌లను గుర్తించి దశల వారీగా వేలం నిర్వహించి ఉత్పత్తిలోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. చిత్తూరు జిల్లాలో మొత్తం 682 మైనింగ్ లీజులు వుండగా వాటిలో సుమారు 50 శాతం మాత్రమే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. జిల్లాలో 500 నుండి 600 వరకు ఖనిజ ఆధారిత పరిశ్రమలు వున్నప్పటికీ అనేక పరిశ్రమలు వివిధ కారణాలతో మూత పడ్డాయన్నారు. ఆ ఫ్యాక్టరీల సమస్యలను గుర్తించడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర అధ్యాయనం చేపడతామని వెల్లడించారు. అలాగే కలర్ గ్రానైట్ రంగంలో రాయల్టీ తదితర కారణాలతో పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఫ్యాక్టరీల ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల విధానాలను సైతం పరిశీలించి దీనిపై సమగ్ర నివేదిక రూపొందిస్తామన్నారు. అలాగే నిలిచిపోయిన లీజులు, పరిశ్రమలను తిరిగి కార్యకలాపాల్లోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. అలాగే వడ్డెర సంఘాల ప్రతినిధులతో సైతం సమావేశం నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నామన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు వడ్డెరలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. అలాగే వడ్డెర సహకార సంఘాలకు 50 శాతం రాయితీతో క్వారీ లీజులు అందించే చర్యలు కొనసాగుతున్నాయని, జిల్లాలో అర్హత కల్గిన సంఘాలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. అలాగే మైనింగ్ రంగానికి సంబంధించి అటవీ అనుమతులు, రెవెన్యూ ఎన్‌ఓసి మంజూరు వంటి అంశాల్లో వున్న సమస్యలను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. పరిశ్రమల కార్యకలాపాలు పెరిగి ఉపాధి అవకాశాలు విస్తరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయం తరువాత చిత్తూరు జిల్లాలో మైనింగ్ రంగం కీలకమైందని, గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అభివృద్ధిని తిరిగి గాడిలో పెట్టి జిల్లాను మైనింగ్ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, జిల్లా భూగర్భగనుల శాఖ డిడి సత్యనారాయణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పట్టాభిషేకం

- దేశ ప్రగతికి యువశక్తే బలం :గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉద్బోధన
- సమాజ సమస్యలకు పరిష్కారాలే పరిశోధనల లక్ష్యం కావాలి: అజయ్ కుమార్ సూద్
- సాంకేతిక విద్య, పరిశోధనలో ఎస్‌వీయూ విశేష పురోగతి: టాటా నరసింగారావు
- డాక్టరేట్ అందుకున్న తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి






తిరుపతి విద్య జూన్ 10 ప్రభాతవార్త
విద్యార్థుల జీవితాల్లో స్నాతకోత్సవం ఒక మైలురాయిగా నిలుస్తుందని, ఇది కేవలం పట్టాలు అందుకునే కార్యక్రమం కాకుండా కృషి, క్రమశిక్షణ, జ్ఞానం, విజయాలకు ప్రతీకగా నిలిచే వేడుక అని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో బుధవారం నిర్వహించిన 63వ నుంచి 68వ ఉమ్మడి స్నాతకోత్సవానికి ఆయన అధ్యక్షత వహించి విద్యార్థులకు పట్టాలు, పతకాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో యువత పాత్ర మరింత కీలకంగా మారిందన్నారు. విద్యార్థులు ఉద్యోగాలకే పరిమితం కాకుండా ఆవిష్కరణలు, పరిశోధనలు, పారిశ్రామిక రంగాల్లో రాణించి దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. భారతీయులు ప్రపంచవ్యాప్తంగా విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత, వైద్యం, పరిశోధన రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్నారని, అదే స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. విశ్వవిద్యాలయాలు కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా పరిశోధనలకు కేంద్రాలుగా మారాలని ఆయన పేర్కొన్నారు. డ్రోన్ టెక్నాలజీ, నానో శాటిలైట్ పరిశోధనలు, నానోటెక్నాలజీ, వాతావరణ అధ్యయనాలు వంటి రంగాల్లో ఎస్‌వీయూ సాధిస్తున్న పురోగతి అభినందనీయమన్నారు. డ్రోన్ శిక్షణకు డీజీసీఏ నుంచి లభించిన గుర్తింపు విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను మరింత పెంచిందన్నారు. భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు అజయ్ కుమార్ సూద్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే పరిశోధనలే దేశాభివృద్ధికి బాటలు వేస్తాయని అన్నారు. వాతావరణ మార్పులు, ఆరోగ్య సమస్యలు, సాంకేతిక సవాళ్లకు పరిష్కారాలు కనుగొనే దిశగా యువ పరిశోధకులు ముందుకు రావాలన్నారు. జ్ఞానాన్ని సమాజ అవసరాలతో అనుసంధానం చేసినప్పుడే పరిశోధనలకు పరిపూర్ణత వస్తుందన్నారు. ఎస్‌వీయూ ఉపకులపతి టాటా నరసింగారావు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం-2020కు అనుగుణంగా ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టి విద్యార్థులను భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, క్లౌడ్ టెక్నాలజీస్ వంటి కోర్సులకు విశేష ఆదరణ లభిస్తోందన్నారు. నాక్ ఎ+ గ్రేడ్ సాధిం చడం విశ్వవిద్యాలయ నాణ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. స్నాతకోత్సవంలో భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు అజయ్ కుమార్ సూద్, భారత జాతీయ విజ్ఞాన అకాడమీ అధ్యక్షుడు శేఖర్ సి. మండే, భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎం. ఎల్లాలకు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశారు. తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి కూడా గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. చిత్తూరు జిల్లాలోని కౌలు రైతుల ఆర్థిక పరిస్థితులపై ఆయన చేసిన పరిశోధనకు ఈ గుర్తింపు లభిం చింది. ఈ ఉమ్మడి స్నాతకోత్సవంలో 5,573 మంది అభ్యర్థులకు పట్టాలు, 143 మంది పరిశోధకులకు పీహెచ్‌డీ డిగ్రీలు ప్రదానం చేశారు. 502 మంది విద్యార్థులు బంగారు పతకాలు, 260 మంది ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య మధుమూర్తి , రెక్టార్ ఆచార్య సిహెచ్.అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. భూపతి నాయుడు, వివిధ విభాగాల డీన్లు ఆచార్య సుందరవల్లి, ఆచార్య రామకృష్ణారెడ్డి, ఆచార్య రాజేశ్వరమ్మ, ఆచార్య విజయం సారథిరెడ్డి , ఆచార్య మల్లికార్జున రావు, ఆచార్య వెంకటేశ్వర్లు, ఆచార్య శివశంకర్ రెడ్డి, ఆచార్య మోహన్ రెడ్డి, యస్వీయూ పాలకమండలి ఆచార్య సుగుణమ్మ, ఆచార్య సుమకిరణ్, ఆచార్య మంజుల, డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, జ్యోతి, సంధ్య, నారాయణ బాబు , అకడమిక్ సెనేట్ మెంబర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆచార్య రాళ్ళపల్లి రామమూర్తి, ఆచార్య ప్రభాకరరావు, ఆచార్య ఎం.ఎం. నాయుడు తదితరులు హాజరయ్యారు. పరీక్షల డీన్ ఆచార్య సురేంద్ర బాబు, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ రాజమాణిక్యం పాల్గొన్నారు.

## ఎన్‌డిఏ సదస్సుకు
# జనసమీకరణ ఎట్లా అబ్బా!?

**ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ఎమ్మెల్యేలు -చేతులెత్తేసిన నేతలు**





ప్రభాతవార్త-తిరుపతి:
కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై సంక్షేమం ,అభివృద్ధి విజయోత్సవ సభ శుక్రవారం తిరుపతిలో భారీ ఎత్తున జరపాలని తలపెట్టారు. దామినేడు వద్ద జరిగే సభకు ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 50 వేల మందిని సమీకరించాలని తలపెట్టారు. తొలివిడతలో వాయిదాపడి రెండవసారి జరగ నుండటంతో ఇందుకోసం ఇది జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు, పార్టీ ఎమ్మెల్యేలకు సవాల్‌గా మారింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం, ఆరోజు పాఠశాలలు పున:ప్రారం భంకానుండటంతో బాటు ఇప్పటికే పార్టీలో పదవులు రాక, సంస్థాగత పదవులు ఇవ్వకపోవడంతో అలకపాన్పులో ఉన్న సీనియర్‌లు దూరంగానే ఉంటున్నారు. పార్టీ నేతలు జనసమీ కరణలో ససేమిరా అన్నట్లు పెదవి విరుస్తున్నారు. తిరుపతి లోనే పదులు సంఖ్యలో కీలక నేతలు ఉన్నారు. వీరంతా సహాయనిరాకరణకే మొగ్గుచూపుతున్నారు. ఇదేగాక జిల్లాలో మామిడి రైతులలో వ్యతిరేకత వ్యక్తమవుతున్న తరుణంలో సభను విజయవంతం చేయడం అంత సులభం కాదని అంత ర్మథనం చెందుతున్నారు. తొలుత ఈ సభను మంగళవారం జరపాలని భావించి ఏర్పాట్లు చేశారు. అయితే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం జరగడంతో శుక్రవారానికి మార్చారు. తిరుపతిలో జరిగే విజయోత్సవ సభలో ఈ రెండేళ్ల కాలంలో తాము అందించిన సుపరిపాలన, చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు హాజరు కానున్నారు. భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని తంటాలు పడుతున్నారు.

తిరుపతి నగరంలోని 50 డివిజన్‌లలో ఒక్కో డివిజన్ నుండి రెండు వందల నుంచి మూడు వందల మందిని సమీకరించాలని ఇప్ప టికే ఆయా ఇన్‌ఛార్జిలకు బాధ్యతలు అప్పగించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీ, తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పై ప్రత్యేక జనసమీ కరణ బాధ్యతలు పెట్టినట్లు తెలుస్తోంది. అయితే పార్టీ నాయకులు,ఎమ్మెల్యేలకు జన సమీకరణ తలనొప్పిగా మారింది. 50వేలు దేవుడు ఎరుగు కనీసం 30వేల మందివచ్చినా చాలన్నట్లు భావిస్తున్నారు.

# మరచిన విలువలు

## -మద్యంమత్తులో మందుసీసాలతో దాడి

తిరుపతి,జూన్ 10ప్రభాతవార్త:
సమాజంలో శాంతిభద్రతలను కాపాడి ప్రజలకు రక్షణగా నిలవాల్సి న ఒక పోలీసు బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సింది పోయి చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు. మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి అత్యంత దారుణానికి ఒడిగట్టాడు. ఓ పశువైద్యుడిపై దాడి చేసి ప్రాణాలు తీసేందుకు ప్రయత్నించాడు. తిరుపతి రూరల్ మండలంలో బుధవారం వెలుగుచూసిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ఉప్పరపల్లిలో చోటుచేసుకుంది. చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో వెంకటరమణ కానిస్టేబుల్‌గా ఉంటున్నాడు. వృత్తిరీత్యా ఇతనికి స్థానికంగా ఉన్న ఓ వెటర్నరీ డాక్టర్‌తో సన్నిహిత పరిచయం ఏర్పడింది. స్నేహితులుగా మారిన ఆ ఇద్దరూ తరచుగా కలుసుకునేవారు. ఈ క్రమంలోనే సమయం దొరికినప్పుడల్లా పార్టీలు చేసుకునే అలవాటు కూడా వారికి ఉంది. ఆ అలవాటులో భాగంగానే ఇద్దరూ కలిసి ఉప్పరపల్లిలో ఉన్న ఓ మద్యం దుకాణానికి వెళ్లారు. అక్కడ కూర్చుని ఇద్దరూ కలిసి పీకల దాకా మద్యం సేవించారు. మద్యం మత్తు నెత్తికెక్కడంతో ఆ ఇద్దరి మధ్య ఏదో ఒక చిన్న విషయమై అకారణంగా వాగ్వాదం మొదలైంది. ప్రారంభంలో కేవలం మాటలకే పరిమితమైన ఆ గొడవ క్రమంగా తీవ్రరూపం దాల్చింది. మద్యం మత్తులో ఇద్దరూ పంతానికి పోవడంతో మాటా మాటా పెరిగి ఒకరిపై ఒకరు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసుకున్నారు. ఆ తర్వాత ఆ వివాదం కాస్తా ముదిరిపోయి ఇద్దరూ పరస్పరం భౌతిక దాడికి దిగే పరిస్థితికి దారితీసింది. ఆ సమయంలో విపరీతమైన కోపంతో ఊగిపోయిన కానిస్టేబుల్ వెంకటరమణ తనను తాను అదుపు చేసుకోలేకపోయాడు. ఎదురుగా ఉన్నది తన ప్రాణ స్నేహితుడు అనే విషయాన్ని కూడా పూర్తిగా విస్మరించాడు. క్షణికావేశంలో కళ్ళు మూసుకుపోయిన ఆ కానిస్టేబుల్ విచక్షణ మరిచిపోయి రాక్షసంగా ప్రవర్తించాడు. అక్కడే చేతికి అందిన ఒక ఖాళీ మద్యం సీసాను తీసుకుని బలంగా కింద కొట్టి పగలగొట్టాడు. ఆ పగిలిన గాజు సీసాతో వెటర్నరీ డాక్టర్ గొంతుపై అత్యంత కిరాతకంగా పొడిచాడు. ఊహించని ఈ దారుణ పరిణామానికి అక్కడున్న వారు సైతం తీవ్ర షాక్‌కు గురయ్యారు. ఈ దాడిలో పశువైద్యుడికి తీవ్ర రక్తస్రావం కావడంతో క్షణాల్లోనే ఆయన అక్కడికక్కడే రక్తపు మడుగులో కుప్పకూలిపోయాడు. పరిస్థితి చేయి దాటిపోయిందని గ్రహించిన వెంకటరమణ అక్కడి నుంచి వెంటనే పరారయ్యాడు. తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఆ పశువైద్యుడిని గమనించిన స్థానికులు వెంటనే రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న తిరుపతి రూరల్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పూర్తి స్థాయిలో వివరాలు సేకరించారు.

# నాడు సాధువుల సామ్రాజ్యం: నేడు కుటుంబపాలనతో అస్తవ్యస్తం

**ఆశ్రమ ఆస్తుల్ని అమ్ముకుంటాం : మా ఇష్టం వచ్చినట్లు పరిపాలిస్తాం... ఇదీ వ్యాసాశ్రమంలో తీరు**

(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)
పవిత్రమైన మళయాళ సద్గురు స్థాపిత 'వ్యాసాశ్రమంలోనికి' 2005లో పీఠాధిపతి బంధువు నెల్లూరుకు చెందిన మన్నెం అమర్ నాథ్‌రెడ్డి ఆగమనంతో అరాచకాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటున్నట్లు రాష్ట్రపతికి అందిన ఫిర్యాదు మేరకు తెలిసింది. ఈయనను ఆశ్రమంలోనికి తెచ్చుకొనుటకు 'పీఠాధిపతి' అభివృద్ధి ట్రస్టు ముసుగులో అమర్‌నాథ్‌రెడ్డిని కోశాధికారిగా రప్పిం చారు. ఆయనను ఎవరైతే ప్రవేశింపజేసుకున్నారో ఆ పీఠాధిపతికే ఈయన మేకుగా మారారు. ఆశ్రమ భవిష్యత్తుకు శాపంగా తయా రయ్యారు. నేడు ఆశ్రమం అంతా ఆయన హస్తాల్లోకి వెళ్ళింది. ఆశ్ర మం కోసం సర్వం త్యాగం చేసిన వారిని బయటకు గెంటి వేసారు. ఇక భక్తులకు ఆశ్రమంలో ప్రవేశం లేకుండా చేసిన ఘనత దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన దశల వారిగా ఒక్కొక్కటి రద్దు చేసుకుంటూ వచ్చారు. వృద్ధాశ్రమాన్ని మూసివేసారు. పేదల ఆసుపత్రిని, శ్రీవేంకటేశ్వర ప్రాథమిక,ఉన్నత పాఠశాలలను మూసి వేసి మరో అడుగు ముందుకేసి ఇదో ప్రైవేటు ఎస్టేట్‌లా మార్చు కున్నారు. దేవాదాయశాఖ నిబంధనలను తుంగలో తొక్కి విచ్చల విడిగా ఆశ్రమ ఆస్తుల్ని అమ్ముకోవటం మొదలెట్టారు. ఏ ఉద్దేశ్యంతో మళయాళ సద్గురు ఆశ్రమాన్ని ఏర్పాటు చేసారో.ఆ ఆశయాలు, ఉద్దేశాలకు భిన్నంగా మార్చుకున్నారు. ఇదో వ్యాపార సంస్థగా తీర్చి దిద్దుకున్నారు. దేవాదాయశాఖ ఇచ్చిన నోటీసును కూడా ఖాతరు చేయలేదు. ఆశ్రమ నిబంధనలకు విరుద్ధంగా బాలికల డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి అకృత్యాలకు తెర తీసారు. 2009లో 11 మంది పెద్దలతో 'శ్రీవాసాశ్రమాభివృద్ధి ట్రస్టును' రికార్డుల కోసం ఏర్పాటు చేసారు. ఇందుకు ఆశ్రమం రూ. 50లక్షలు వెచ్చించినట్లు



రికార్డులు చెబుతున్నాయి. అయితే ఈ కమిటిలోని ఒక్కొక్కరిని బలవంతంగా ఓ పథకం ప్రకారం రాజీనామా చేయించి తమ పలు కుబడిని నిరూపించుకున్నారు. ఉమ్మడి నిర్ణయాలు లేకుండానే వ్యాసాశ్రమం అభివృద్ధి సంబంధించిన అకౌంట్‌లోని సుమారు రూ. 2కోట్లు గోల్‌మాల్ చేసినట్లు రాష్ట్రపతికి అందిన సమాచారం మేరకు తెలుస్తుంది. అయితే ఈసొమ్ములకు సంబంధించి ఇన్‌కం టాక్సు వారికి లెక్కలు చెప్పలేదు. ఆడిట్ చేయించి నివేదికలివ్వాలని అమెరికాలోని దాతలు కోరితే పట్టించుకోలేదని ఫిర్యాదులో పేర్కొ న్నారు. అయితే ఆశ్రమ నిబంధనల మేరకుఆశ్రమంలో బంధువులను చేర్చుకోరాదు. అయితే పీఠాధిపతి తమ్ముడును ఆశ్రమంలోకి ప్రవేశింపజేసారు. ఇప్పుడు కార్యదర్శి, కోశాధికారి సాంసారిక జీవి. పెత్తందారుడు ఆశ్రమ నిధులు వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకున్నారనే ఆరోపణలతో ఆశ్రమం రోడ్డున పడింది.

**తపోవనం పాఠశాల మూసివేత:**
ఆశ్రమంను స్థాపించిన మళయాళ సద్గురు సమాజంలో సంస్కృతవిద్య,మహిళా విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ నేపథ్యంలో చిత్తూరులోని తపోవనం సంస్కృత పాఠశాలను స్థాపించారు. ఇక్కడ సుమారు 500 మంది విద్యార్థులతో హాస్టల్ నడిపేది. ఇక్కడ దాతలు ఇచ్చిన సొమ్ములు సుమారు రూ. కోటి నిల్వ ఉండాల్సి న సంస్థ అని దీనిని మూసివేయటంలో అంతర్యమేమిటో విచారణ జరపాలని రాష్ట్రపతికి అందిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తిరుమలలోని గోగర్భ క్షేత్రాన్ని టిటిడి మలయాళ గురువు సేవలను గుర్తించి ఆశ్రమానికి స్థలం ఇచ్చారు. దీనిని అభివృద్ధి చేసిన రామానందగిరి స్వామిని తరిమివేసినారు. ఇక 2008లో కన్యాగురుకులంలో బాలికలను లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై విచారణలను మేనేజ్ చేయించుకోగల్గినారని రాష్ట్రపతికి పంపిన ఫిర్యాదులో పేర్కొనటం గమనించదగ్గ విషయం. గత 15 సంవత్సరాలుగా ఆశ్రమం నుంచి చిత్తశుద్ధితో పని చేసే వారు ఎందరిని తొలగించారో ఎంతమందిని గెంటించారో వారికే ఎరుక. వంట మనిషి నుంచి సేవా తత్పరులనందరిని సాగనంపిన ఘనత అమర్‌నాథ్‌రెడ్డిదే. మలయాళ స్వామి గొప్ప సంఘసంస్కర్త ఆంధ్రప్రదేశ్‌లో వ్యాసాశ్రమంలో బ్రహ్మవిద్య పాఠశాల ఒక్కటే బ్రాహ్మణేతరులకు వేద విద్యను అందించేది. దీని నిర్వహణ టిటిడి, రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం ఆర్థిక సహాయం అందించేది. ఆశ్రమ వ్యవస్థాపకులు వీలునామాకు విరుద్ధంగా ప్రస్తుత పాలన సాగుతున్నట్లు ఫిర్యాదు అందింది.

రేపటి సంచికలో అవినీతి,ఆర్థిక అక్రమాలపై ప్రత్యేక కథనం)

# ఆ ముగ్గురుదే ఆ సంస్థలో హవా...!

ఓబులవారిపల్లి 10 జూన్ ప్రభాతవార్త



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండిసి సంస్థలు కొందరు గతంలోనూ ప్రస్తుతం అన్ని తానే వ్యవహ రిస్తూ ముగ్గురాయి వ్యాపార లావా దేవీలతో. అక్రమార్జన సంపాదనతో కోట్లకు పరుగు లెత్తి కేంద్ర ప్రభుత్వ సంస్థలని బురిడీ కొట్టిస్తున్నట్లు తెలు స్తోంది. ఆ కంపెనీలతో ముగ్గురాయి వ్యాపార సామ్రా జ్యాన్ని గత. ప్రభుత్వం 2023. 24 సంవత్సరాలలో అక్రమంగా ముగ్గు రాయి సీసీ కెమెరాలు కల్లుగప్పి కోట్ల రూపాయలు విలువ చేసే ఏ గ్రేడ్ ఖనిజాన్ని మరియు బి గ్రేడ్ కనిజాన్ని పక్కదారి మళ్లించి కొన్ని కంపెనీలకు సరఫరా చేసినట్లు తేట తెల్లమైనప్పటికీ. అప్పటి ప్రభుత్వంలో కొంతమంది నాయకులు మరియు అధికారులు అండదండలతో పబ్బం గడుపుకొని ఎటువంటి మార్చా లేనట్లు కడిగిన ముత్యముల బయటపడ్డారని విమర్శలు లేకపోలేదు. ఏపీఎండిసి సంస్థలు బ్లాస్టింగ్ మరియు అకౌంట్ సెక్షన్ మరియు మైనింగ్ సెక్షన్లో అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా. విధులు నిర్వహిస్తూ చలామణి అవుతూ బినామీ మిల్లలతో మిషన్లు మరియు లారీలు సొంతవిగా వ్యాపార లావాదేవీలు చేసుకుంటూ. కోట్లాది రూపాయలు అధిక అక్రమార్చిన సంపాదించినట్లు తెలుస్తోంది ఇందులో ఒకరు కొందరికి క్రయవిక్రయాలలో చేతివాటం ప్రదర్శిస్తూ అప్పుగా ఇచ్చిన డబ్బులు కూడా ఇవ్వలేదని ఆరోపణలు లేకపోలేదు. ఒకప్పుడు సంస్థలో వీరు ఆడిందే ఆట పాడిందే పాటగా. వ్యాపార సామ్రాజ్యం విస్తరింపజేశార నే గుసగుసలు వినపడుతున్నాయి. మరి కొంతమంది పుత్రులతో కలిపి. ఓఎన్జిసి కంపెనీలకు ముగ్గు రాయి ని రఫరా చేసి ఓఎన్జిసి కంపెనీలకే కేంద్ర ప్రభుత్వ సంస్థలకే బురిడీ కొట్టించిన దాఖలాలు కూడా ఉన్నాయని సమాచారం ఏది ఏమైనా మంగంపేటలో అగచాట్లు బెంగళూరులో ప్లాట్లు. క్రేవికయాలలో మునిగి తేలుతూ అధిక సంపన్నులుగా ఎదిగారని ఆరోపణలు ఉన్నాయి ఈ ఎదుగుదలలో అక్రమార్చిన అధికంగా ఉన్నట్లు పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు సంస్థలు ఎటువంటి లోటుపాట్లు కు తాగి ఇవ్వకుండా నిష్పక్షపాతముగా విధులు నిర్వహించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అటు బిజెపి నాయకులు ఆర్థిక విశ్లేషకులు కార్మిక నాయకులు కోరుతున్నారు.

# తిరుపతి డివిజన్

## భూ సమస్యలకు పరిష్కారం మీ భూమి మీ హక్కు

టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, జూన్ 10 ప్రభాతవార్త



రాష్ట్రంలో భూ సమస్యలకు పరిష్కార వేదికగా మీ భూమి మీ హక్కు కార్యక్రమం ద్వారా పరిష్కారం పొందవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపనంద రెడ్డి అన్నారు. బుధవారం రైల్వేకోడూరు మండలంలోని కే బుడుగుంట పల్లిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీ భూమి మీ హక్కు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో రూపనంద రెడ్డి మాట్లాడుతూ భూ హక్కు దారులైనటువంటి రైతులకు తమ భూమికి సంబంధించి ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కులను పంపిణీ చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ప్రభుత్వం రాజముద్రతో కూడిన పాస్ బుక్‌లను ఏర్పాటుచేసి సంబంధిత రైతులకు పాసుబుక్కులను అందజేయడం గొప్ప విషయం అని అన్నారు. అదేవిధంగా భూమి కలిగిన ప్రతి రైతుకు ఇటువంటి పాసుబుక్కులు ఉంటే ఎటువంటి సమస్యలు తలెత్తవని రూపానంద రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు పర్యవేక్షణలో రెవిన్యూ శాఖలో భూహక్కుదారులకు మీ భూమి మీ హక్కు కార్యక్రమం ద్వారా రాజముద్రతో కూడిన పాసుబుక్కులను పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో భూ సమస్యలకు చక్కటి పరిష్కారం మార్గం ఈ కార్యక్రమాల ద్వారా జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, తాసిల్దార్ అమర్నాథ్, ఆర్ ఐ లక్ష్మీదేవి, మాజీ సర్పంచ్ బత్తిన గంగయ్య యాదవ్, టిడిపి మండల అధ్యక్షులు శేఖర్ రాజు, వీఆర్వో ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐను మర్యాద పూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు

పెనగలూరు, జూన్ 10 ప్రభాతవార్త



తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఎనగలూరు ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం ఎస్సై ని కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నాగినేని రామ్ ప్రసాద్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల రవి కుమార్, కట్టావారిపల్లి మాజీ సర్పంచి నాగేశ్వర నాయుడు, కొమ్మి నాగార్జున, పాలూరు సుధాకర్ నాయుడు, తాటిబోయిన ధనయ్య, కోలా మురళి, కాకర్ల జయరామయ్య, సాతుపల్లి నరసింహులు, మొలకల మల్లికార్జున, వంట రమణ, ప్రసన్న, కత్తి సుబ్బరాయుడు, కాకి శ్రీరాములు, గంగాధర్, రామకృష్ణ నాయుడు, కాకర్లవారిపల్లి మాజీ సర్పంచి చంద్ర పాల్గొన్నారు

## తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

టీడీపీ మండల అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి



పెనగలూరు, జూన్ 10 ప్రభాతవార్త

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనమలూరు మండలం తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం పెనగలూరు మండల పార్టీ సమావేశాన్ని టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. మండల పరిధిలోని పలు రకాల సమస్యలను మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి దృష్టికి కార్యకర్తలు, నాయకులు తీసుకు వచ్చారు. తెలుగుదేశంపార్టీ కార్యాలయం ఏర్పాటు, ఎన్టీఆర్ విగ్రహాము ఏర్పాటు, పలు రకాల విషయాలపై తీర్మానాలు చేశారు. బిఎల్ఏ లు బిఎల్వో లతో సమన్వయం చేసుకుని దొంగ ఓట్లు తొలగింపునకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నాగినేని రామ్ ప్రసాద్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల రవి కుమార్, కట్టావారిపల్లి మాజీ సర్పంచి నాగేశ్వర నాయుడు, కొమ్మి నాగార్జున, పాలూరు సుధాకర్ నాయుడు, తాటిబోయిన ధనయ్య, కోలా మురళి, కాకర్ల జయరామయ్య, సాతుపల్లి నరసింహులు, మొలకల మల్లికార్జున, వంట రమణ, ప్రసన్న, కత్తి సుబ్బరాయుడు, కాకి శ్రీరాములు, గంగాధర్, రామకృష్ణ నాయుడు, కాకర్లవారిపల్లి మాజీ సర్పంచి చంద్ర పాల్గొన్నారు.

## నేడు పల్స్ పోలియో కార్యక్రమంపై శిక్షణ

పెనగలూరు, జూన్ 10 ప్రభాతవార్త

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం నేడు పెనగలూరు మండల పరిషత్ కార్యాలయంలో పల్స్ పోలియో వ్యాక్సినేటర్‌లకు శిక్షణా కార్యక్రమం జరుగుతుందని డాక్టర్స్ తౌషిప్, శ్రేయ, సిహెచ్వో నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమంపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

## అనాథలతో ఆనందం పంచుకున్న సుబ్రహ్మణ్యం

అక్షయ క్షేత్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు



రేణిగుంట, జూన్ 10 ప్రభాతవార్త

టిడిపి రేణిగుంట మండల సీని యర్ నాయకుడు నెల్లూరు సుబ్ర హ్మణ్యం జన్మదిన వేడుకలు బుధ వారం రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని అక్షయ క్షేత్ర ఆశ్రమంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అనాథల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను సాదాసీదాగా, సేవా కార్యక్రమాల నడుమ జరుపుకున్నారు. ఆశ్రమంలోని చిన్నారులు, వృద్ధులతో కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆయన, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమ వాసులతో కేక్ పంచుకుని శుభాకాంక్షలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎ. రాజేంద్రప్రసాద్, ఎ. గంగాధరం, శివ, వెట్టి అభి, సాగర్ తదితరులు పాల్గొని నెల్లూరు సుబ్రహ్మణ్యంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆశ్రమ నిర్వాహకులు కూడా ఆయనకు అభినందనలు తెలిపారు.

## గ్రామీణ బ్యాంకు రిటైర్డ్ చీఫ్ మేనేజర్ బొప్పన మోహన మురళికి డాక్టరేట్ ప్రదానం



వరదయ్యపాలెం, జూన్ 10, ప్రభాతవార్త:

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వారు నిర్వహించిన వార్షిక స్నాతకోత్సవంలో వరదయ్యపాలెంకు చెందిన గ్రామీణ బ్యాంకు రిటైర్డ్ చీఫ్ మేనేజర్ బొప్పన మోహన మురళికి స్వయం సహాయక సంఘాలు గ్రామీణ మహిళల సాధికారత చిత్తూరు జిల్లాలోని సప్తగిరి గ్రామీణ బ్యాంకుపై పరిశోధన అను అంశంపై పరిశోధన గ్రంథము సమర్పించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సమక్షంలో డాక్టరేట్ ప్రధానం చేశారు.

## వేపగుంట జాతరలో మాజీమంత్రి రోజా

పుత్తూరు రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:



పుత్తూరు రూరల్ మండలం వేపగుంట గ్రామంలో వైభవంగా నిర్వహించిన గంగమ్మజాతర మహోత్సవంలో మాజీమంత్రి రోజా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, వైసీపీ నాయకులు మాజీమంత్రికి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా "కొండూరు ప్రవీణ్ రాయల్" జన్మదిన వేడుకలు

పేదలకు అల్పాహారం, అన్నదాన వితరణలు

చంద్రగిరి, జూన్ 10 ప్రభాతవార్త:



టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్ జన్మదిన వేడుకలు బుధవారం చంద్రగిరిలో ఘనంగా నిర్వహించారు. ముక్కోటి, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ, పుట్టాలమ్మ గుడి ఆలయాల వద్ద గల అనాధలు, భిక్షగాళ్ళకు, పేదలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ప్యాకెట్లు అందజేశారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శిగా చురుకైన నాయకత్వం ప్రదర్శిస్తుండటంతో పలు గ్రామాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భాణాసంఛా పేళ్ళుళ్ళ నడుమ ఆయనతో కేక్ కట్ చేయించి, ఘన సన్మానాలతో పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## స్వమాక్స్ వారిచే అక్షర చేతివ్రాతపై శిక్షణ

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధికి కృషి

స్వమాక్స్ సిఈఓ సంగీతం విశ్వనాథ్

చంద్రగిరి, జూన్ 10 ప్రభాతవార్త:




స్వర్ణముఖి మహిళా పరస్పర సహకార సం ఘం (స్వమాక్స్) ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న నిరుపేద విద్యార్థులకు అక్షర చేతివ్రాతపై ప్రముఖ చేతివ్రాత నిష్ణాతులు పి.జి.డి.కృ పాల్‌చే శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా స్వమాక్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వమాక్స్ సిఈఓ సంగీతం విశ్వనాథ్ మాట్లాడుతూ చేతివ్రాతను చక్కగా మలుచుకోగలిగితే జీవితాన్ని ఉన్నతంగా మార్చుకోగలరని అన్నారు. ఇందుకోసం కృపాల్ ద్వారా చేతివ్రాతలో మెలకువలు, నైపుణ్యాభివృద్ధి సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సామాజిక సేవలందించడంలో స్వమాక్ స ఎల్లప్పుడూ ముందు వరుసలో వుంటుందన్నారు. బాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో టీచర్స్ టి.మునిచంద్ర, ప్రసాద్ రావు, స్వమాక్స్ సిబ్బంది హరికృష్ణ, పి.విజయ్‌కుమార్, పి.సుబ్రమణ్యం, పి.అంజి, ఆర్.రామనాధం రెడ్డి, అలేఖ్య, మేఘన, ఊహ, తదితరులు పాల్గొన్నారు.

## బత్తలవారికండ్రిగ గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం, జూన్ 10 ప్రభాతవార్త :

నగరి నియోజకవర్గం పుత్తూరు మునిసిపాలటీ బత్తలవా రికండ్రిగ(సిటిఆర్)లో గత రెండు రోజులుగా గంగమ్మజాతర వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నది. గంతమ్మ అమ్మ వారిలో జాతర సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి టెంకాయహారతులు పట్టి, నైవేద్యం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు ఎమ్మెల్యే ఆదిమూలంకు మేళతాళాలు, మంగళవా యిద్యాల నడుమ ఘన స్వాగతం పలికి, దర్శనం ఏర్పాట్లు కల్పిం చారు. అనంతరం అర్చన, హారతులు పట్టారు. అనంతరం దుశ్శా లువ, పూలమాలతో సత్కరించిన తర్వాత అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. మంగళవారం రాత్రి మాజీ సర్పంచ్ సొరకాయులస్వామి(తాతయ్య) ఇంటి నుంచి కుటుంబ సమేతంగా అమ్మవారిని పట్టు సారెను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు.



## రేపు తిరుపతి ముఖ్యమంత్రి బహిరంగ సభకు తరలిరండి

కోనేటి సుమన్‌కుమార్

నారాయణవనం, జూన్ 10 ప్రభాతవార్త :

శుక్రవారం తిరుపతిలోని దామినేడులో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సత్యవేడు నియోజకవర్గం నుంచి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు అందిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తన యుడు చిత్తూరు ఉమ్మడి జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్ బుధవారం విలేఖరుల సమావేశంలో కోరారు. ఈ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, రాష్ట్ర జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాదవ్‌లు పాల్గొనడం జరుగుతుందన్నారు. కావున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## తొలి విడత ప్రవేశాలు నేటి నుంచి

ఎస్‌వీ,జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల సందడి

*తిరుపతి విద్య, జూన్ 10 ప్రభాత వార్త*




తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర జూనియర్,కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ తొలి సంవత్సరం ప్రవేశాల ప్రక్రియకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 11, 12, 13 తేదీల్లో నిర్వహించే తొలి విడత ప్రవేశాల కోసం కళాశాల యాజమాన్యం విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రవేశాలకు హాజరయ్యే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సంరక్షకుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, తాగునీటి సదుపాయం, కూర్చునే ఏర్పాట్లు, సమాచార బోర్డులు తదితర వసతులు కల్పించారు. ప్రవేశాల ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ సి. ప్రకాష్ బాబు, బుధవారం అధ్యాపక, అధ్యాపకేతర, హాస్టల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాల్సిన విధానం తదితర అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే తొలిసారిగా టిటిడి ప్రవేశపెట్టిన డిజిటల్ రుసుముల చెల్లింపు విధానంపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించారు. విద్యార్థులు దరఖాస్తుల్లో పొందుపరిచిన వివరాల ఆధారంగానే ప్రవేశాలు కల్పిస్తామని, తప్పుడు సమాచారం సమర్పించిన దరఖాస్తులను తిరస్కరిస్తామని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. ప్రవేశాల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## మాడి మసవుతున్న అటవీ సంపద

పట్టించుకోని అటవీశాఖ అధికారులు

నారాయణవనం, జూన్ 10 ప్రభాతవార్త :



మండలంలోని కైలాసనాథకోన, ముక్కుకోనకు గుర్తు తెలియని వ్యక్తులు గత మూడురోజులుగా నిప్పు పెట్టడంతో ఎంతో విలువైన అటవీ సంపద అగ్నికి ఆహుతవుతున్నది. వేసవికాలంలో గుర్తు తెలియని వ్యక్తులు, కట్టెలదొడ్డి వ్యాపారులు అడవులకు నిప్పులు పెడుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. కాలిపోయిన తర్వాత కట్టెలను తీసుకొచ్చి అమ్ముకుంటూ డబ్బులు సంపాదించుకుంటున్నారు. ఇంతా జరుగుతున్న కార్వేటీనగరం, పుత్తూరు అటవీశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. కొద్దిరోజులుగా అగ్నిప్రమాదంలో అడవిలోని విలువలైనా చెట్లు, జంతువులు కాలిబూడిదైనదినట్టు తెలిసింది. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి అడవులను కాపాడాలని కోరుతున్నారు. నిప్పు పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నవచేతన యాప్ శిక్షణ కార్యక్రమంలో

చిన్నారుల సమగ్ర అభివృద్ధిపై అవగాహన

పుత్తూరు రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:



పుత్తూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(మెయిన్) పుత్తూరులో ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పుత్తూరు రూరల్ మండలం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు నవచేతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ నవచేతన ఏఐఈసీడీ యాప్ ద్వారా 0-6 సంవత్సరాల వయసు గల పిల్లల అభివృద్ధి లోపాలను తొలి దశలోనే గుర్తించే విధానం, అంగన్‌వాడీ వ్యవస్థ ద్వారా అభివృద్ధి స్క్రీనింగ్ నిర్వహణ సాధ్యత గురించి వివరించారు. మన పిల్లలు వెలకట్టలేని సంపద అని పేర్కొంటూ చిన్న వయసులో తల్లిదండ్రులు పిల్లలతో ప్రేమగా మాట్లాడడం, ఆడడం, సమయం గడపడం ద్వారా మెదడు అభివృద్ధి సంపూర్ణంగా సాధ్యమవుతుందని తెలిపారు. పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం ఈ కింది 5 ముఖ్య అంశాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిరుమలరాజు, ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీవో సంధ్య, సూపర్‌వైజర్లు ఎదేవి, అనిత, మెడికల్ ఆఫీసర్ రమేష్, ఎంఎల్‌హెచ్‌పీ ఉషలు పాల్గొన్నారు.

## ప్రధాని క్షేమం కోరుతూ పూజలు, అభిషేకాలు

పుత్తూరు, జూన్ 10 ప్రభాతవార్త :



దేశ ప్రధాని నరేంద్ర మోడి మాజీ ప్రధాని నెహ్రూ రికార్డు ను అధిగమించిన సందర్భంగా మోడి క్షేమం కోరుతూ భారతీయ జనతా పార్టీ పుత్తూరు అర్బన్, రూరల్ అధ్యక్షులు గిరిప్రసాద్, చెన్నకేశవ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని నెహ్రూ 4,398 రోజులు పదవిలో వుండగా, ప్రస్తుతం నరేంద్ర మోడి 4,399 రోజులు ప్రధానిగా రికార్డ్ నెలకొల్పారని తెలిపారు. జిల్లా కార్యదర్శి కోటకొండ బాబు మాట్లాడుతూ ప్రధానిగా ఎక్కువ కాలం పనిచేసి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రపంచానికి విశ్వ గురువుగా కీర్తి పొందారని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ప్రధాని మోడి నేతృత్వంలో దేశం ప్రపంచంలో నెంబరు 1 స్థానానికి చేరుకుంటుందని ఆకాంక్షించారు. అనంతరం వందేమాతరం, జైశ్రీరామ్ నినాదాలు చేసి, అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) నాయకుడు మేకల సుబ్రమణ్యం, వడమాలపేట మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం, బిజెపి నాయకులు నారాయణస్వామి, శేఖర్, వెంకటరామరాజు, వెంకటరాయలు, గోపి, గురుప్రసాద్, సుబ్రమణ్యంరాజు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: సీపీఐ డిమాండ్



పుత్తూరు రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:

పుత్తూరు మండలం కేబీఆర్ పురం గ్రామంలో మామిడి కాయ రైతులతో సమావేశమై రైతులు పడుతున్న ఇబ్బందులను ఎదుర్కొంటున్న సమస్యలను సీపీఐ నాయకులు అడిగి తెలుసుకుని నిరసన తెలిపారు. తోతాపూరికి టన్నుకి 18 వేలు ఇవ్వాలని కోరారు. లియానా తాసజూస్ ఫ్యాక్టరీలో రైతుల దగ్గర టన్నుకి దింపుడు కూలి 80 రూపాయలు అదనంగా వసూలు చేసుకుంటున్నారు. మిగతా చుట్టు పక్కల ఫ్యాక్టరీలో ఎక్కడ కూడా వసూలు చేయడం లేదని, ఇక్కడ మాత్రం రైతుల దగ్గర దోచుకుంటున్నారని సీపీఐ నాయకులు ఆరోపించారు. గత సంవత్సరం కూడా 8 రూపాయలు గుజ్జు పరిశ్రమలు నాలుగు రూపాయలు ప్రభుత్వం ద్వారా నిర్ణయించి కాయలను రైతుల ద్వారా కొనుగోలు చేసి చివరికి గుజ్జు పరిశ్రమలు మూడు రూపాయలు 90 పైసలు మాత్రమే చెల్లించని మిగతా డబ్బులు ఫ్యాక్టరీలో యాజమాన్యం జేబులో వేసుకున్నారని రైతులకు నష్టం చేశారని రైతులు ఆవేదన చెందారు. ఇప్పుడు కూడా డీలర్ల ద్వారా టన్నుకు 7 వేలు డెలివరీ చేసుకుంటే రైతుల దగ్గర నుంచి మాత్రం 5 వేలకు డెలివరీ చేయించుకుంటున్నారని, ఇది ఎక్కడ న్యాయం ఇంకెప్పుడూ రైతులు బాగుపడేది రైతు కష్టాలను పట్టించుకోని ప్రభుత్వాలు అధికారులు, ప్రభుత్వాలు మారుతున్నా రైతు కష్టాలు మాత్రం రోజు రోజుకి దిగజారిపోతుందని, కష్టాల్లో కోరుకుపోతున్నారని ఆవేదన చెందారు. జ్యూస్ ఫ్యాక్టరీలో ముందు రోజు వారి ధర నిర్ణయించి పట్టిక ధరను ప్రదర్శించాలని రైతులు కోరారు. డబ్బులు ఎప్పుడు చెల్లిస్తారో ఎన్ని రోజుల్లో చెల్లిస్తారో ధర పట్టికను ప్రదర్శించాలని కోరారు. ఫ్యాక్టరీలో యాజమాన్యం తీరు మారకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని 12వ తేదీ ముఖ్యమంత్రి కూడా కలసి వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. సీపీఐ డివిజన్ కార్యదర్శి మహేష్, రైతులు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలదే

సత్యవేడు, జూన్ 10 ప్రభాతవార్త:



పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలపై ఉన్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం పీహెచ్‌సీ వైద్యాధికారి హర్షవర్ధన్ చెప్పారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ అధికారిణి దేవకుమారి అధ్యక్షతన నవ చేతన ఏఐ మండలస్థాయి అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పుట్టినప్పటి నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లల ఎదుగుదలపై అంగన్‌వాడీ కార్యకర్తలు దృష్టి సారించాలన్నారు. పైగా పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించేలా చూడడం ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం వంటివి చూడాలన్నారు. పిల్లల పుట్టుక నుంచి వారిలో ఏవైనా అనారోగ్య సమస్యలు, పోషకాహార లోపాలు, వైకల్యాలు ఉంటే ముందుగానే గుర్తించాలన్నారు. ఇందుకు నవచేతన వంటి ఏఐ ఆధారిత యాప్ సహాయంతో పిల్లల ఎదుగుదల్లో లోపాలను గుర్తించి తగిన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. పిల్లలకు మొబైల్ ఫోన్లను దూరంగా ఉంచాలన్నారు. పిల్లలు ఫోన్లకు అలవాటు పడితే మేధస్సు అభివృద్ధి చెందడం కుంటుపడే అవకాశాలు ఉందన్నారు. ఐసీడీఎస్ అధికారిణి దేవకుమారి మాట్లాడుతూ నవచేతన ఏఐ యాప్ ద్వారా పిల్లల్లో పుట్టుక లోపాలు, వ్యాధులు, విటమిన్స్ లోపాలు వంటివి గుర్తించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పుస్తకాల ద్వారా చిన్నారుల్లోవిజ్ఞానం, సృజ నాత్మకత పెంపొందేలా చూడాలన్నారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు 6 సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారాన్ని(అనుబంధ పోషకాహారం) అందించడం అంగన్‌వాడీ కార్యకర్తల కర్తవ్యం అన్నారు. అనంతరం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐసీడీఎస్ ఉన్నతాధికారులు వివరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీలు సుబ్రహ్మణ్యం, రవీంద్ర, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై బీఎల్‌ఏలకు అవగాహన

విజయపురం, జూన్ 10 ప్రభాతవార్త:



ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు మండలం లో చేపట్టనున్న ఓటరు జాబితాపై పార్టీకి సంబం ధించిన బీఎల్‌ఏలకు అవగాహన అవసరమని టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ముని భాస్కర్‌రాజు పేర్కొన్నారు. విజయపురంలో బుధ వారం పార్టీకి సంబంధించిన బీఎల్‌ఏలకు ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మిపతిరాజు మాట్లాడుతూ ఎన్నికల అధికారుల నిబంధనల మేరకు ఓటరు జాబితా తయారీలో బీఎల్‌ఏల పాత్ర ఆవశ్యకతను క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలసుబ్రహ్మణ్యం రాజు, లోకేష్‌రాజు, శివలింగం, ఏళుమలై, గాలి మురళీనాయుడు, కపిల్, కొండూరు దాము, బాబు, దొరైరాజు, పలువురు మం డల క్లస్టర్ ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**CHANGE OF SURNAME**

● I,GUNDUMALLA PRASAD (Old Name), R/at D.No: 6-8-1026,D.Venkataramana Apartments, NGO Colony, Tirupati, AP. have changed mysurname to GANDLA PRASAD.Henceforth, I shall be known as GANDLA PRASAD (New Name), S/o GANDLA PEDDA VEERAIAH.

# విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు భూమి పూజ



పెళ్లకూరు, జూన్ 10 ప్రభాతవార్త: గ్రామాలలో ఉన్న పేద ప్రజల ప్రాథమిక ఆరోగ్య అవసరాల కోసం ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా బుధవారం నాడు మండలంలోని పాలచూరు, చావాలి గ్రామాలలో విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లకు తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుం దన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి పేదవాడికి పార్టీలతో సంబంధం లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసి ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందన్నారు. ఒక్క సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సుమారు 6 కోట్ల రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. మండలంలో ఇప్పుడు ఏడు హెల్త్ క్లినిక్ సెంటర్లకు భూమి పూజ చేయడం జరిగిందని, ఒక్కొక్క హెల్త్ క్లినిక్ సెంటర్‌కు సుమారు 36 లక్షల రూపాయలు వెచ్చించి ప్రజల సౌకర్యార్థం గ్రామాల్లో నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పార్టీ మండల కార్యదర్శి శిరసనం భేటీ చైతన్య కృష్ణారెడ్డి, లోకేష్ నాయుడు, రాకేష్ రెడ్డి, మాధవరెడ్డి, నాగేందర్ రెడ్డి, పెంచలయ్య, రమణయ్య పాల్గొన్నారు.

## కాలంగి నదిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం

సూళ్ళూరుపేట, జూన్ 10 ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ చెంగాళమ్మ ఆలయానికి సమీపం ఉన్న కాలంగి నదిలో గుర్తు తెలియని మహిళా మృతదేహం బుధవారం పోలీసులు కనుగొన్నారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి వయస్సు సుమారు 55 నుండి 60 ఏళ్ల మధ్య ఉంటుందని అంచనా ఆమె ఆకుపచ్చ రంగు జాకెట్, ఆకుపచ్చ రంగు చీర ధరించి ఉంది. బట్టలు ఉతకడానికి లేదా స్నానం చేయడానికి నదిలోకి దిగిన సమయంలో ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి మరణించిఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. స్థానిక పరిసరాల్లో విచారించినా ఆమె వివరాలు తెలియరాలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలిని గుర్తించిన వారు లేదా ఆమె గురించి తెలిసిన వారు సూళ్ళూరుపేట పోలీసులను సంప్రదించాలని కోరారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ : ఎంఈఓ



బాలాయపల్లి, జూన్ 10 ప్రభాతవార్త: ఈ నెల 12 నుంచి పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు విద్యార్థిని, విద్యార్థులకు ముందుగానే పాఠ్య పుస్తకాలు అందజేసేందుకు సంబంధిత పాఠశాలలకు ఆటోల ద్వారా సరఫరా చేసినట్లు ఎంఈఓ నాగేశ్వర రావు తెలిపారు. 11679 పుస్తకాలు 2160 మంది విద్యార్థిని, విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు. బాలాయపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 2160 మంది విద్యార్థిని, విద్యార్థులకు 11679 పాఠ్య పుస్తకాలు అందజేస్తున్నట్లు వివరించారు. ఈ నెల 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభం నుంచి విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తామన్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

**- మండల టిడిపి అధ్యక్షులు రాయి సత్యం నాయుడు**



బాలాయపల్లి, జూన్ 10 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా అందరూ పని చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు రాయి సత్యం నాయుడు తెలిపారు. బాలాయపల్లిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల క్లస్టర్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రతి నెల రెండవ బుధవారం నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో తీసుకున్న తీర్మానాల అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించి, పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి అవసరమైన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన దుర్ఘటనపై మండల టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి : ఎమ్మెల్యే విజయశ్రీ



సూళ్ళూరుపేట, జూన్ 10 ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సూచించారు. బుధవారం రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సూళ్లూరుపేట రూరల్ పరిధిలోని బిఎల్‌ఎల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ప్రస్తుతం చేపడుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితాను ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా అర్థం చేసుకొని అందుకు తగ్గట్టుగా పనిచేయాలని కోరారు. సర్ 2026 పేరుతో చేపడుతున్న ఈ కార్యక్రమం లో భాగంగా అర్హులైన ప్రతి ఒక్క ఓటర్ని గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన దరఖాస్తులను సకాలంలో సమర్పించడం ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడడం వంటి అంశాలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పాకం వెంకటసుబ్బయ్య, కొక్కు శంకరయ్య, తాటిపర్తి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ విద్యుత్‌పై స్పెషల్ డ్రైవ్



వాకాడు, జూన్ 10 ప్రభాతవార్త: మండలంలోని అక్రమ విద్యుత్తు పై ట్రాన్స్కో ఏడి వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్పెషల్ డ్రైవ్ జరిగింది. మండల కేంద్రమైన వాకాడు ట్రాన్స్కో కార్యాలయంను ఆయన ఆస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాయుడుపేట ట్రాన్స్కో ఈఈ ఆదేశాల మేరకు వాకాడు మండలంలోని అక్రమ విద్యుత్తు పెండింగ్ సుమారు 20 లక్షల రూపాయలు ఉన్నాయని అన్నారు. మండలంలోని విద్యుత్తు అక్రమ అడిషనల్ లోడ్, ఇతర ఇతర అక్రమ విద్యుత్తు వాడకం దారులను పై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ట్రాన్స్కో ఎఈ విజయలక్ష్మి, విజిలెన్స్ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వాకాడులో బాలకృష్ణ జన్మదిన వేడుకలు



వాకాడు, జూన్ 10 ప్రభాతవార్త: సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు టిడిపి మండల కమిటీ ఘనంగా నిర్వహించారు. బుధవారం వాకాడులో వున్నా ఇరిగేషన్ అతిథి గృహంలో మండల టిడిపి కన్వీనర్ దువ్వూరు మధుసూదన రెడ్డి ఆధ్వర్యంలో సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా భారీ కేకును కట్ చేసి కేకును పంచిపెట్టారు. జన్మదిన వేడుకల్లో టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, మోహన్ నాయుడు, తిరుమూరు శ్రీనివాసుల రెడ్డి, దువ్వూరు జనార్ధన్ రెడ్డి, బత్తిన ప్రమీల, చిరంజీవి అమ్మ, రఘు, మోహన్ రావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ నగర్ రైల్వే గేటు సమస్యపై గళం



సూళ్ళూరుపేట, జూన్ 10 ప్రభాతవార్త: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో జాతీయ కార్యదర్శి గోవిందు వాసు మాదిగ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయుడుపేట పరిధిలోని ఎన్ఎస్ఆర్ నగర్ ప్రజల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రైల్వే గేటు సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. పిల్లలు, వృద్ధులు రాకపోకల్లో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని తెలియజేశారు. రైల్వే శాఖ అధికారులు రెవెన్యూ అధికారులు సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపించారు. అధికారులు దొంగాట ఆడుతున్నట్లు స్థానికుల అభిప్రాయాన్ని వెల్లడించారు. వెంటనే ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని మందకృష్ణ మాదిగను కోరారు. నాయుడుపేటకు స్వయంగా విచ్చేసి సమస్యను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మార్పీఎస్ నాయకత్వం ముందుకు రావాలని గోవిందు వాసు మాదిగ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మ తోటల్లో పూతను సంరక్షించుకోవాలి

**- పరిశోధన సంచాలకులు డాక్టర్ బి జి రాజులు**



బాలాయపల్లి, జూన్ 10 ప్రభాతవార్త: వేసవికాలంలో రైతులు నిమ్మ తోటల్లోని పూతను సంరక్షించుకోవాలని పరిశోధన విస్తరణ సంచాలకులు డాక్టర్ బి జి రాజులు తెలిపారు. మండలం కొమ్మిపాడు గ్రామంలో ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం ఆధ్వర్యంలో నిమ్మలో పూత నియంత్రణ పై, నేల సంరక్షణ పై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో నిమ్మ పంట నుండి అధిక దిగుబడి కొరకు రైతులు శాస్త్రవేత్తల సూచనలతో మందుల పిచికారి తగిన సమయాల్లో పాటించినట్లయితే ఈ పూత నియంత్రణ పద్ధతి ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు. కెవికె అధిపతి డా.రామయ్య మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన పెంచుకొని నేల సంరక్షణ పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డా.రంజిత్ కుమార్, డా.భాను మూర్తి, డా.సునీల్ కుమార్, నిమ్మ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.రామయ్య,కృషి విజ్ఞాన కేంద్రం, పెరియవరం, వెంకటగిరి శాస్త్రవేత్తలు డా.బి.ప్రతాప్, డా.పి.నాగార్జున రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతాం

**- కమాండెంట్ ఈఎస్ సాయి ప్రసాద్**



బాలాయపల్లి, జూన్ 10 ప్రభాతవార్త: సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు బెటాలియన్ కమాండెంట్ ఈ ఎస్ సాయి ప్రసాద్ తెలిపారు. 9వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో డాక్టర్ సుమన్ ప్రజా దంత వైద్యశాల ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. బెటాలియన్ లోని సిబ్బందికి తరచూ ఆరోగ్య పరీక్షలు వైద్య శిబిరాలు పెట్టి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దంత సంరక్షణ ద్వారా అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఉచిత దంత వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ అదంతా వైద్యులు డాక్టర్ చల్ల సుమన్ మాట్లాడుతూ చిన్నప్పటినుండి దంతాల సంరక్షణ పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, రిక్రూట్ కానిస్టేబుళ్లకు దంత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు, చికిత్సలు అందించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా, పాల్గొన్న వారందరూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విజయానికి...ప్రతి ఓటు ప్రాధాన్యం



తడ,జూన్ 10 ప్రభాతవార్త: రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి ఓటు ఎంతో కీలకమని గ్రామస్థాయి నాయకులు ఓటర్ జాబితా నమోదు ప్రక్రియపై దృష్టి పెట్టాలని తడ టిడిపి పార్టీ అధ్యక్షులు సెల్వం పేర్కొన్నారు తడ మండలం సంబంధించి క్లస్టర్ 09 నాయకులతో తడ ఎస్ఆర్ఎం హోటల్ నందు సమావేశమయ్యారు స్థానిక గ్రామస్థాయి నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి రానున్న స్థానిక ఎన్నికల్లో టిడిపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని పార్టీ అధ్యక్షులు సెల్వం నాయకులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మన్ పళని, లాయర్ సుదర్శన్, క్లస్టర్ ఇంచార్జ్ సుధాకర్, ఏం సి డైరెక్టర్ బొమ్మన్ ఏకాంబరం, రవి, చెంచురామయ్య, మునేంద్రయ్య, రాము నరసింహ, బాలు, అశోక్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ద్వారా అమ్మా ఫౌండేషన్‌కి విరాళం



సూళ్ళూరుపేట, జూన్ 10 ప్రభాతవార్త: సమాజంలో శారీరక, మానసిక వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు అండగా నిలబడి, వారి కాళ్లపై వారు నిలబడేలా వృత్తివిద్యా నైపుణ్యాన్ని అందించడం అభినందనీయమని నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. పట్టణంలోని అమ్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల జీవనాధార వృత్తివిద్యా నైపుణ్య అభివృద్ధి కోసం బెస్ట్ రన్నర్స్ అమెరికా వారి ప్రత్యేక ఆర్థిక సహాయంతో నాయుడుపేట రోటరీ క్లబ్ తరపున నాలుగు లక్షల రూపాయల భారీ విరాళాన్ని బుధవారం అందజేశారు. ఈ మేరకు రూ.4 లక్షల విలువైన చెక్కును అమ్మా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కృష్ణవేణికి రోటరీ క్లబ్ బాధ్యులు ఘనంగా బహూకరించారు. మరెన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య సందర్భంగా నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య మాట్లాడుతూ మానసిక వికలాంగుల ప్రతిభ పాఠశాలకు రోటరీ క్లబ్ తరఫున గతంలోనూ అనేక మౌలిక వసతులు కల్పించామని గుర్తు చేశారు. నిరుపేదల ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే లక్ష్యంగా జరిగిన ఈ విరాళాల పంపిణీ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రెటరీ బట్ట సుబ్రహ్మణ్యం, ఎలెక్ట్ ప్రెసిడెంట్ రామ్మోహన్, ఎలెక్ట్ సెక్రెటరీ కృష్ణమోహన్, ప్రముఖ నాయకులు చంద్రశేఖర్, ఉదయ్ శంకర్, నాగరాజు కె.వి కృష్ణారావు, హెచ్ సుబ్రహ్మణ్యం, బి. సుబ్రహ్మణ్యం రోటరీ క్లబ్ సభ్యులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దేవుడి లాంటి దాతలు ముందుకొచ్చి దివ్యాంగులను ఆదుకోవడంపై పట్టణ ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## బాల్య వివాహాలను అరికట్టాలి సిడిపిఓ



బాలాయపల్లి, జూన్ 10 ప్రభాతవార్త: బాల్య వివాహాలను అరికట్టాలని సిడిపిఓ శంషాద్ బేగం తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 261 మంది అంగన్వాడీ కార్యకర్తలకు డిజిటల్ పద్ధతిలో సిడిపిఓ సెక్షన్ ఇచ్చారు. పుట్టినరోజు నుంచి మొదటి 1000 రోజులు నవ శిశువుకు అత్యంత కీలక దశని సిడిపిఓ శంషాద్ బేగం అన్నారు. మెదడు అభివృద్ధిలో సుమారు 80 శాతం మూడవ సంవత్సరం లోపు వయసులో పూర్తవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగవైకల్యం రూపుమాపేలా ఈ యాప్‌ను తీసుకొని వచ్చిందని అన్నారు. పిల్లల ఎదుగుదల, మానసిక చైతన్యం, కదలిక వంటివి గమనించి ఏమైనా లోపాలు ఉంటే యాప్‌లో నమోదు చేయాలని సిడిపిఓ అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఎంపీడీవో నారాయణ, ప్రధానోపాధ్యాయురాలు జి. ఉషారాణి, సూపర్వైజర్ శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై శ్రద్ధ చూపించండి : గంజి మాధవయ్య





పుత్తూరు, జూన్ 10 ప్రభాతవార్త : పుత్తూరు రూరల్ మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో ఓటర్ల జాబితాల పట్ల శ్రద్ధ చూపించాలని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్, క్లస్టర్ -2 ఇన్‌ఛార్జ్ గంజి మాధవయ్య తెలిపారు. త్వరలో ఎన్నికల సంఘం నిర్వహించనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమానికి సంబంధించి బుధవారం ఆయన తన ఇంట్లో బూత్ లెవల్ ఏజెంట్లు, కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపికి అనుకూలంగా వుండే ప్రాంతాల్లో ఓట్లు తొలగిపోకుండా బిఎల్‌ఎలు బూత్ లెవల్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మరణించిన వారి ఓట్లను, డబుల్ ఎంట్రీ పడిన ఓట్లను తొలగించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పట్టణంలో టిడిపి పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి జీవరత్నంనాయుడు, ఎన్.ఎన్.ధనపాల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అర్హులైన వారి ఓట్లను చేర్చాలని తెలిపారు. సమావేశాల్లో రూరల్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరవ బాలాజీ, హేమంత్‌కుమార్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు డి.ఎస్.గణేష్, మునిసిపల్ మాజీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్లు యుగంధర్ ఆనంగి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ మంత్రి...పట్టించుకోవటం లేదు

**కార్యకర్తల ఆవేదనతో రసాభాసగా మారిన సమావేశం**



శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త: ఈ నెల తిరుపతిలో జరుగు కూటమి విజయోత్సవ సభను ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున తరలి రావటానికి కృషి చేయాలనే పిలుపుతో ఏర్పాటు చేసిన సమావేశం కార్యకర్తల ఆవేదనతో రసాభాసగా మారింది. తిరుపతి పార్లమెంటు జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని పార్టీ పట్టణ అధ్యక్షుడుజి.విజయకుమార్‌నాయుడు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యదర్శి గుమ్మడి దశరధాచ్చారి మాట్లాడుతూ రెండేళ్ళలో పార్టీ నాయకులు,స్థానిక నాయకులు ప్రజా సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. అయితే ప్రజలతో పాటు పార్టీ కార్యకర్తల సంక్షేమాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి కదా అని తమ ఆవేదనను వ్యక్తం చేసారు. దాంతో సభలో ఉన్న మరి కొందరు కూడా గళం కలిపారు.దాంతో సమావేశం రసాభాసగా మారింది. ఈ సందర్భంగా దశరధాచ్చారి మాట్లాడుతూ శ్రీకాళహస్తి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కార్యకర్తల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. ఆర్థికంగా ఎదగటానికి చేయూతనిస్తున్నారు.అయితే జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పార్టీ కార్యకర్తల గురించి పట్టించుకోవటం లేదన్నారు.ఆయన పర్యవేక్షిస్తున్న రెవెన్యూశాఖ మంత్రికి చెందిన రెవెన్యూ శాఖ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల గురించి పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. శ్రీకాళహస్తిలోని ఆర్‌డిఓ కార్యాలయం రెవెన్యూ కార్యాలయాలకు వెళితే అధికారులు పట్టించుకోవటం లేదని పనబాక లక్ష్మీ దృష్టికి తెచ్చారు. తిరుపతిలో ఈ నెల 12న జరిగే కూటమి విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్, బిజెపి నాయకుడు మాధవ్‌లు హాజరౌతారని వారి సందేశాన్ని ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలుగుదేశం కుటుంబసభ్యుల మీద ఉందని పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పనబాక లక్ష్మీ వివరించారు.ఈ సమావేశంలోపట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు, వ్యవసాయమార్కెట్ కమిటి అధ్యక్షుడు రంగినేని చంచయ్యానాయుడు, తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ల మునిరాజానాయుడు, కంఠా రమేష్, కాసరం రమేష్, సుమతి, రేణుకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులకు సర్వే అనంతరం భూ పట్టాలు

**-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



కుప్పం, జూన్ 10 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో కుప్పం మండలం కంగుంది పంచాయతీలో అంబాపురం, రాములగుట్ట,చిల కాలవంక గ్రామాలకు చెందిన రైతులు ఎదుర్కొంటున్న భూముల పట్టాల సమస్య పరిష్కారం దిశగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. బుధవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర మర్మత్ రాముల గుట్ట గ్రామంలో రైతులతో గ్రామసభ నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఉన్న భూములకు సంబంధించి సమగ్రంగా సర్వే చేయించి అర్హులైన రైతులకు వ్యక్తిగత పట్టాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కడపిడి వికాస్ మరమ్మత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు .దీంతో స్థానిక రైతులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భూ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్న సీఎం చంద్రబాబు నాయుడుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టిసి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, పి కే ఎం యుడా చైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు ,టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, మాజీ ఏఎంసి చైర్మన్ సతేంద్ర శేఖర్ ,మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, స్థానిక నేతలు ,అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మైనింగ్ పరిశ్రమకు కూటమి ప్రభుత్వం అండ

**- రాష్ట్ర భూగర్భగనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



గుడిపాల, జూన్ 10 ప్రభాతవార్త: రాష్ట్రంలోని మైనింగ్ పరిశ్రమలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌తో కలిసి గుడిపాల మండలంలోని కుప్పిగానిపల్లి గ్రామ పరిధిలో వున్న శ్రీ వెంకటసాయి గ్రానైట్ క్వారీని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో మైనింగ్ రంగంలో వినూత్న మార్పులు తీసుకువచ్చి మైనింగ్ పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. మైనింగ్‌కు కూటమి ప్రభుత్వ హయాంలోనే పెద్దపీట వేయడం జరిగిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో మైనింగ్ రంగంను నాయకులు దోచుకుని అక్రమ మైనింగ్ నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంకు భారీగా గండి కొట్టారన్నారు. మైనింగ్ పరిశ్రమలపై కక్షకట్టిన వైకాపా నాయకులు గత ప్రభుత్వంలో పెనాల్టీలు, కేసులతో మైనింగ్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారన్నారు.కూటమి ప్రభుత్వం మైనింగ్ రంగంలో వినూత్న మార్పులు తీసుకువచ్చి పరిశ్రమలకు కొత్త ఉత్సాహం కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర క్వారీ యాజమానులతో మాట్లాడుతూ ఏ రకమైన గ్రానైట్ రాళ్ళు ఇక్కడి నేలల్లో లభ్యమవుతాయని ఆరా తీశారు. తహసిల్దారు శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్ పి.షణ్ముగం, తెలుగుదేశం నాయకులు కాజూరు బాలాజీ, ఎంపిపి గోళ్ళహరిప్రసాద్ చౌదరి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం, మాజీ ఎంపిపి అనిల్‌కుమార్, శంకర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## చెంచురత్నం యాదవ్‌ను సత్కరించిన గంగమ్మ కమిటి



శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని పానగల్ గంగమ్మ జాతర సందర్భంగా బుధవారం శ్రీకాళహస్తి ఎపి ఎన్‌జిఓ సంఘాధ్యక్షుడు చెంచురత్నం యాదవ్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక్కడ జాతరకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ నేపథ్యంలో చెంచురత్నం యాదవ్ అమ్మవారిని దర్శించుకోగా ఆయనను కమిటి కమిటి అధ్యక్షుడు గుణశేఖర్, సభ్యులు వైస్ చైర్మెన్‌మునిశేఖర్, కమిటి సభ్యులు లీలా మోహన్,గణేష్, కుమార్,కార్తీక్, జయశంకర్, పుణ్యం ఢిల్లి బాబు, పాండ్యలు ఆయనకు అమ్మవారి ప్రసాదాలను అందించారు. దుశ్శాలువతో సత్కరించారు

# తిరుపతి డివిజన్

## సర్పై శిక్షణ కార్యక్రమం

శాంతిపురం, జూన్ 10 ప్రభాతవార్త



స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఓటరు జాబితా సవరణ పై శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం , మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ కొత్త ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు తదితర అంశాలపై నాయకులకు శిక్షణ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఓటర్ పేరు జాబితాలో ఉండేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచించారు .కార్యక్రమంలో కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథ నాయుడు, నాయకులు చంద్ర ,మణి, గిరి ఎల్. జయరాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గోపాల్, ఉయ్యాల జయరాంరెడ్డి, నాగరాజు ,బాలు ,రాజేంద్ర, మురుగన్ ,గోవిందరాజులు పాల్గొన్నారు .

## 3.07 కోట్లతో పశువులకు నీటి కుంటలు నిర్మాణం: ఎంపీడీవో



శాంతిపురం, జూన్ 10 ప్రభాతవార్త

శాంతిపురం మండలంలో పశువుల దాహార్తి తీర్చేందుకుగాను గత రెండేళ్లుగా ఉపాధి హామీ పథకంలో 3.07 కోట్ల రూపాయలతో 128 పశువుల నీటి కుంటల నిర్మాణాలు చేపట్టినట్లు ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని 64 పెద్దూరు పంచాయతీలో చేపట్టిన పశువుల నీటి కుంటల పనులను ఆయన పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పనుల ద్వారా 650 మందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. పశువులు మేత తర్వాత నీటికి ఇబ్బంది లేకుండా నీటి కుంటలు దోహదపడుతున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు .ఇంకా మండలంలో ఎక్కడైనా అవసరం ఉంటే పశువుల నీటికుంటలు ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు. కార్యక్రమంలో టిఏలు శంకరప్ప ,మునిరాజు, ఎఫ్ఏ నరసింహులు, స్థానిక నాయకులు సురేంద్ర, గంటలప్ప పాల్గొన్నారు .

## తహసీల్దార్‌ని మర్యాదపూర్వకంగా కలసిన టీడీపీ నాయకులు



నాగలాపురం, జూన్ 10 ప్రభాతవార్త:

నాగలాపురం మండలంకు నూతనంగా వచ్చిన తహసీల్దార్ రోజారాణిని నాగలాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ప్రణీత్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జాన్సన్, తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ కుమార్, నాగలాపురం మండలం క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌యాదవ్, టీడీపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పార్దీబన్, మాజీ వార్డు సభ్యులు ఏళుమలై, వెంకటేష్, సింగిల్‌విండో డైరెక్టర్ రాజశేఖర్ యాదవ్, నాగరాజ్, చాన్ బాషా, కుప్పన్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం.

టిడిపి శ్రేణులకు పంతగాని దిశా నిర్దేశం.



చిట్వేలి, జూన్ 10,ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పకుండా న్యాయం జరుగుతుందని రాష్ట్ర సాంస్కృతిక విభాగపు అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు. బుధవారం టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక టిడిపి కార్యాలయంలో మండల టిడిపి బాధ్యుడు కాకర్ల నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశానికి పంతగాని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పంతగాని మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో పట్టు సాధించేందుకు ప్రతి ఒక్కరూ శ్రమించాలని సూచించారు.తమ పరిధిలోని ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించాలని తెలపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేర్చాలన్నారు. నూతన పింఛను లబ్ధిదారులను గుర్తించి పింఛను అందించడంలో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలని పేర్కొన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో విజయం సాధించే దిశగా అడుగులు వేయాలని గ్రామ మండల స్థాయి కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనంతయ్య యాదవ్, ఉపాధ్యక్షులు కొండా వెంకటేష్, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటేష్ రాజు, రాజశేఖర్, కో క్లస్టర్ గిరి బాబు, సీనియర్ నాయకులు లారీ సుబ్బారాయుడు,బాలు రామాంజనేయులు, సేతు శంకరయ్య యాదవ్, పగడాల వెంకటేష్, బండారు శివ, సుదీర్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గున్నారు.

## పి హెచ్ సి సిబ్బందితో యోగాంధ్ర కార్యక్రమం

బైరెడ్డిపల్లి, జూన్ 10 ప్రభాతవార్త



బైరెడ్డిపల్లి లో పి హెచ్ సి డాక్టర్ విజయ్ చందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో యోగా చేయించి అవగాహన కల్పించారు చిన్నప్పటినుండే యో గా, ధ్యానం అలవర్చుకోవాలని యోగా, ధ్యానం వలన మానసిక ,శారీరక ఆరోగ్యం పెంపొందడమే కాకుండా ఒత్తిడి తగ్గి ఉల్లాసంగా ఉంటార న్నారు. తల్లిదండ్రులు పిల్లలకు అలవాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సావిత్రి, సి.హెచ్.ఓ , సూపర్ వైజర్లు , ఎం.ఎల్. హెచ్ పి.ఎస్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## నిరుపయోగంగా చేతి పంపు బోర్లు



రామకుప్పం, జూన్ 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో దశాబ్ద కాలం పైగా చేతి పంపు బోరు నిరుపయోగంగా ఉంది. స్థానికులు మరమ్మతులు చేపట్టి కాలనీవాసులకు త్రాగునీటి దాహార్తి తీర్చాలని కోరుతున్నారు. అదేవిధంగా మండల శివార్లలో అంబేద్కర్ గురుకుల పాఠశాల మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న మరో చేతి పంపు బోరు నిరుపయోగంగా వదిలేశారు. దీన్ని కూడా మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకొచ్చి ఎస్టీ హాస్టల్, గురుకుల పాఠశాలకు మూగజీవాలకు తొట్టె నిర్మాణం చేపట్టి దాప్తి దాహప్తి తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## 12వ తేదీ ధర్నా విజయవంతం చేయండి

మాజీ మంత్రి రోజా



**పుత్తూరు (నగరి), జూన్ 10 ప్రభాతవార్త :** ఈ నెల 12వ తేదీన నగరి పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వెన్నుపోటుకు రెండేళ్ల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగరి నియోజకవర్గ పార్టీ శ్రేణులకు పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి బుధవారం నగరిలోని ఆమె కార్యాలయంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టనున్న ధర్నాకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

## అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**నైపుణ్యాల పెంపుదలతోనే ఉజ్వల భవిష్యత్ : జేఎన్‌టీయూఏ వీసీ సుదర్శన్ రావు**

**603 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం**



రేణిగుంట, జూన్ 10 ప్రభాతవార్త

స్థానిక కరకంబాడిలోని అన్నమా చార్య ఇంజనీరింగ్ కళాశాలలో నాలు గో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూ అనంతపురం ఉపకులపతి హెచ్. సుదర్శన్ రావు హాజరై విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని క్వాంటం టెక్నాలజీస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనుసంధానంతో కూడిన కరిక్యులంను ప్రవేశపెడుతున్నామని తెలిపారు. సాంకేతిక రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా ప్రతి సెమిస్టర్‌లో సిలబస్‌ను నవీకరిస్తామని చెప్పారు.కళాశాల ప్రిన్సిపాల్ సి. నాథముని రెడ్డి గ్రాడ్యుయేషన్ డే నివేదికను సమర్పిస్తూ విద్యార్థులు అకడమిక్, కోకరిక్యులర్, ఎక్స్‌ట్రా కరిక్యులర్ కార్యక్రమాల్లో సాధించిన విజయాలను వివరించారు. కళాశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు చేపడుతున్న చర్యలను వివరించారు.ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 880 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి హాజరైన 603 మంది విద్యార్థులు పట్టాలు అందుకున్నారు. అనంతరం వివిధ విభాగాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు మెడల్స్, నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు.కళాశాల చైర్మన్ గంగిరెడ్డి మాట్లాడుతూ విద్యా దదాతి వినయం శ్లోకాన్ని ప్రస్తావిస్తూ విద్య మనిషికి వినయం, విజ్ఞానం, విలువలను అందిస్తుందని పేర్కొన్నారు. పట్టభద్రులైన విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో గౌరవ అతిథి ఈ. సాయిబాబా రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, డీన్లు, డైరెక్టర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అడ్మిషన్లకు ముస్తాబైన ఎస్పీడబ్ల్యూ జూనియర్ కళాశాల

**నేటి నుంచి తొలి విడత ప్రవేశాలు**



తిరుపతి విద్య జూన్ 10 ప్రభాత వార్త

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎస్పీడబ్ల్యూ జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ తొలి సంవత్సరం ప్రవేశాల ప్రక్రియకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 11, 12, 13 తేదీల్లో నిర్వహించే తొలి విడత ప్రవేశాల కోసం కళాశాల యాజమాన్యం విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసింది.విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సంరక్షకుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, తాగునీటి సదుపాయం, కూర్చునే ఏర్పాట్లు, సమాచార బోర్డులు తదితర వసతులు కల్పించారు. ప్రవేశాల ప్రక్రియ సజావుగా జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు.టీటీడీ డీఈవో వెంకట సునీల్ ఆధ్వర్యంలో బుధవారం ప్రవేశాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన, ప్రవేశాల నిర్వహణ, తల్లిదండ్రులకు అవసరమైన సమాచారాన్ని అందించే అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. పద్మావతమ్మ మాట్లాడుతూ ప్రవేశాలకు వచ్చే విద్యార్థులు, తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల దరఖాస్తుల్లో నమోదైన వివరాల ఆధారంగానే ప్రవేశాలు కల్పిస్తామని, తప్పుడు సమాచారం సమర్పించిన దరఖాస్తులను తిరస్కరిస్తామని స్పష్టం చేశారు.అలాగే తొలిసారిగా టీటీడీ ప్రవేశపెట్టిన డిజిటల్ రుసుముల చెల్లింపు విధానంపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించారు. ప్రవేశాల ఇన్‌చార్జి ఉదయ్ మాట్లాడుతూ అడ్మిషన్ల ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగంతో ఆరోగ్యానికి బాట

**టీటీడీ యోగ-ఆరోగ్యానంద కార్యక్రమాలకు విశేష స్పందన**



తిరుపతి విద్య, జూన్ 10 ప్రభాత వార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానాలు నిర్వహిస్తున్న యోగ-ఆరోగ్యానంద కార్యక్రమాలు మూడో రోజుకు చేరుకున్నాయి. జూన్ 7 నుంచి 21 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమాలకు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది నుంచి విశేష స్పందన లభిస్తోంది.యోగ ద్వారా ఆరోగ్యం - సేవ ద్వారా ఆనందం అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో దేవస్థానం విద్యాసంస్థల విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం యోగా సాధన, ప్రాణాయామం, సూర్య నమస్కారాలు నిర్వహిస్తూ ఆరోగ్యవంతమైన జీవనశైలిపై అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. సత్యనారాయణ మాట్లాడుతూ యోగం భారతీయ సంస్కృతికి అమూల్యమైన వారసత్వమని పేర్కొన్నారు. నేటి ఒత్తిడితో కూడిన జీవన విధానంలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ యోగ సాధన చేయడం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు.టీటీడీ చేపట్టిన యోగ-ఆరోగ్యానంద కార్యక్రమం ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో యోగా ఇన్‌స్ట్రక్టర్ కృష్ణమూర్తి, ఏఎన్ఎన్ మెడికల్ టీం ప్రతినిధి బాబి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. యోగా కార్యక్రమాలకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని నిర్వాహకులు తెలిపారు.

# చదువు కొనలేం...!

**విద్యాసంస్థలా? వ్యాపార కేంద్రాలా?**

**తిరుపతి నగరంలో కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల బాదుడు!**

**పుస్తకాలు, యూనిఫామ్ల పేరిట తిరుపతిలో నిలువుదోపిడీ..**

**పట్టించుకోని విద్యాశాఖ అధికారులు!**




తిరుపతి విద్య జూన్ 10 ప్రభాత వార్త

ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో బడి గంట మోగక ముందే.. కార్పొరేట్ విద్యాసంస్థల గల్లా పెట్టెలు గలగలలాడుతున్నాయి. జూన్ 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, తిరుపతి నగరంతో పాటు జిల్లావ్యాప్తంగా విద్యావ్యాపారం అప్పుడే మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. విద్యాసంస్థల ప్రారంభోత్సవ హడావుడిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు నిలువుదోపిడీకి తెరలేపాయి. ఒక వైపు అడ్డగోలు ఫీజులు, మరోవైపు పాఠశాల ప్రాంగణాల్లోనే బుక్స్, యూనిఫామ్స్, బూట్లు ,బెల్ట్ విక్రయిస్తూ తల్లిదండ్రుల నెత్తిన గుడిబండ పెడుతున్నారు. తిరుపతిలో ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ సాగుతున్న ఈ దోపిడీని చూసి స్థానిక విద్యాశాఖ అధికారులు ˇచూడనట్లు వ్యవహరిస్తుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**మా పుస్తకాలే కొనాలి.. లేదంటే నో అడ్మిషన్!**

ప్రభుత్వం ముద్రించే పుస్తకాల ధరలు వందల్లో ఉంటే, తిరుపతిలోని కార్పొరేట్ యాజమాన్యాలు సొంత సిలబస్ పేరిట ముద్రించిన పుస్తకాల ధరలను వేలల్లో నిర్ణయించి బలవంతంగా అంటగడుతున్నారు.పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, తల్లిదండ్రులు ప్రైవేట్ యాజమాన్యాలు అడిగినంత సమర్పించుకుంటున్నారు. మేము చెప్పిన దుకాణంలోనే కొనాలి.. మేము నిర్ణయించిన ధరలే చెల్లించాలి.. అంటూ తిరుపతిలోని పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు తల్లిదండ్రులకు హుకుం జారీ చేస్తున్నాయి.క్లాసుల వారీగా దోపిడీ వివరాలు పుస్తకాల ధరల 1 నుంచి 7వ తరగతి వరకు 5,000 నుంచి 8,000 వరకు, 8 నుంచి 10వ తరగతి వరకు 10,000 నుంచి 14,000 వరకుఇక సాధారణ తరగతులతో సరిపెట్టకుండా.. నీట్, ఐఐటీ, ఒలింపియాడ్, ఎన్‌టీఎస్‌ఈ వంటి ఆకర్షణీయమైన పేర్లతో ప్రత్యేక సెక్షన్లను ఏర్పాటు చేస్తూ, అదనపు స్టడీ మెటీరియల్స్, క్వశ్చన్ బ్యాంకుల పేరిట వేలాది రూపాయలను బలవంతంగా వసూలు చేస్తున్నారు.

**స్కూళ్లలోనే దుకాణాలు.. కొనుగోళ్ల నిర్బంధం!**

చట్టప్రకారం పాఠశాల ప్రాంగణాల్లో దుకాణాలు ఏర్పాటు చేసి వాణిజ్య కార్యకలాపాలు సాగించడం నేరమని తెలిసినా, తిరుపతిలోని కార్పొరేట్ యాజమాన్యాలు బరితెగించి విక్రయాలు సాగిస్తున్నాయి. స్కూళ్లలోనే కౌంటర్లు తెరిచి పుస్తకాలు, యూనిఫాంలు, బెల్టులు, టైలు, నోట్‌బుక్స్ అమ్ముతున్నారు.బహిరంగ మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు ఈ సాగ్రిని విక్రయిస్తుండటంతో, అడిగే నాథుడే లేక తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. నర్సరీ తరగతి చదివే చిన్నారి పుస్తకాలకే రూ.6,000 వేలు వసూలు చేస్తున్నారంటే దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

**నిబంధనలు గాల్లోకి.. ఫీజుల నియంత్రణ చట్టం ఎక్క?**

ప్రభుత్వాలు మారుతున్నా, చట్టాలు చేస్తున్నా ప్రైవేట్ యాజమాన్యాల దోపిడీకి మాత్రం అడ్డుకట్ట పడటం లేదని తిరుపతిలోని పలువురు మేధావులు, విద్యా రంగ నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల ఫీజులను నియంత్రించేందుకు స్పష్టమైన జీవోలు ఉన్నప్పటికీ, వాటిని అమలు చేయడంలో జిల్లా అధికారులు ఘోరంగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఫీజుల వివరాలు బోర్డులపై పెట్టాలి ప్రతి పాఠశాల తమ అడ్మిషన్ల సమయంలోనే ఏ క్లాస్‌కు ఎంత ఫీజు వసూలు చేస్తున్నారో నోటీస్ బోర్డులపై బహిరంగంగా ప్రదర్శించాలనే నియమం ఉన్నా, ఏ ఒక్క కార్పొరేట్ స్కూల్ కూడా దీనిని పాటించడం లేదు.కార్పొరేట్ శైలి దందా అడ్మిషన్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫీజు, స్పోర్ట్స్ ఫీజు, డిజిటల్ క్లాస్ రూమ్ ఫీజు అంటూ రకరకాల రశీదులతో తల్లిదండ్రుల నుంచి అక్రమంగా డబ్బులు గుంజుతున్నా.. అడిగే నాథుడే కరువయ్యాడు.

**తల్లిదండ్రుల నెత్తిన అదనపు గుదిబండ !**

కేవలం ఫీజులతోనే సరిపెట్టకుండా, స్కూల్ డైరీల పేరిట, ఐడెంటిటీ కార్డుల పేరిట, కూడా మార్కెట్ ధర కంటే మూడింతలు ఎక్కువ వసూలు చేస్తూ సరికొత్త దందాకు తెరలేపారు. మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలకు మంచి చదువు అందించాలనే తపనతో అప్పులు చేసి మరీ ఈ కార్పొరేట్ పాఠశాలల గడప తొక్కుతుంటే, వారి బలహీనతను ఈ యాజమాన్యాలు క్యాష్ చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించకుండా, తిరుపతి నగరంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు గళమెత్తుతున్నాయి.

**తిరుపతి విద్యాశాఖ అధికారులు ముడుపుల నిద్ర ?**

నగరవ్యాప్తంగా ఇంత బహిరంగంగా దోపిడీ జరుగుతున్నా తిరుపతి విద్యాశాఖ అధికారులు మాత్రం కంటితుడుపు చర్యలతో సరిపెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, జిల్లావ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించే కార్పొరేట్ సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, విద్యావ్యాపార దోపిడీకి అడ్డుకట్ట వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# శ్రీకాళహస్తి డివిజన్

## చాచా నెహ్రూ కించపరచడం దారుణం : బత్తెయ్యనాయుడు



శ్రీకాళహస్తి, జూన్ 10 ప్రభాతవార్త: బిజెపి ప్రభుత్వం ప్రధాని మోదీని పుష్కర ప్రధానిగా కొనియాడడం, నెహ్రుని కించపరిచేలా మాట్లాడడం చాలా హాస్యాసపదమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తయ్య నాయుడు ధ్వజమెత్తారు. నెహ్రూని కించపరిచేలా బిజెపి ప్రభుత్వం అడుగడుగున ముందుకు పోతుందని దేశాభివృద్ధి ఇలా ఉంది అంటే నెహ్రూ 17 సంవత్సర పరిపాలనలో ఆయన చేసిన కృషి అభివృద్ధికి వేసిన పునాదులే కారణమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ హయాంలో అనేక ప్రజాహిత కార్యక్రమాలలోతో పేద, బడుగు,బలహీన వారికి ఆర్థిక అభివృద్ధికి సహకరించారన్నారు.

## వడకలూరు ఆధ్వర్యంలో సంబరాలు



శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త : అఖిల భారత గాండ్ల, సాహు తెలుగుల అసోసియేషన్ సెక్రటరీ వడకలూరు మస్తానయ్య మాజీ ట్రస్టు బోర్డు మెంబర్ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం గారి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో సంబరాలు జరుపుకున్నారు. అభివృద్ధే ధ్యేయంగా 12 సంవత్సరాలు పరిపాలించినటువంటి మొట్టమొదటి వ్యక్తి,గాండ్ల జాతికి వన్నె తెచ్చిన ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి గాండ్ల సంఘం నాయకులు చెంచయ్య ధనంజేయులు, పురుషోత్తం, కుమార్ బిపి అగ్రహారం , నాధముని మహిళా నాయకులు కల్పన ఇతరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మను దర్శించుకున్న పవిత్రారెడ్డి



శ్రీకాళహస్తి,రూరల్ జూన్ 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం పోలేరమ్మ జాతర గ్రామస్తులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో పవిత్రరెడ్డి బుధవారం రెడ్డిపల్లి గ్రామంలోని పోలేరమ్మ జాతరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలేరమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు అమ్మవారి శాలువా కప్పి కుంకుమ తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగస్త్యేశ్వరుని సన్నిధిలో మాజీ ప్రధాన న్యాయమూర్తి



చంద్రగిరి, జూన్ 10 ప్రభాతవార్త: భారత అత్యున్నత న్యాయస్థానం మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ దంపతులు బుధవారం ముక్కోటి అగస్త్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ముక్కోటి అగస్త్యేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త మొగిలి ఇందుమౌళి రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎన్.వి.రమణ దంపతులు స్వామి వారి దర్శనానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారి వెంట బిజెపి నాయకుడు పి.నవీన్‌కుమార్ రెడ్డి ఆలయానికి చేరుకుని దర్శన ఏర్పాట్లు గావించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలోని మూలవిరాట్ ఎదుట కొంత సమయం గడిపిన దంపతులకు ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వారి పేరిట అర్చనలు జరిపించి, వేదాశీర్వాదం అందజేశారు. ఈ క్రమంలో పి.నవీన్‌కుమార్‌రెడ్డి ఆలయ విశిష్టత, స్వర్ణముఖీనది పవిత్రత, ముక్కోటి ఆలయంతో కలియుగ వైకుంఠవాసుడు శ్రీనివాసుడికి గల అనుబంధాన్ని వివరించారు. ఆలయానికి ఫౌండర్ ట్రస్టీలుగా టిటిడి మాజీ ఈఓ, దివంగత మొగిలి చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, తదుపరి ఆయన సోదరులు మొగిలి సుందరరామిరెడ్డి, మొగిలి ప్రభాకర్‌రెడ్డి, మొగిలి రఘురామిరెడ్డి ఆలయ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని వివరించారు. ప్రస్తుతం ఆలయ ధర్మకర్తగా బాధ్యతలు చేపట్టిన మొగిలి ఇందుమౌళి రెడ్డి తన సొంత నిధులతో ఆలయాన్ని అత్యంత సుందరంగా, మహోన్నతంగా తీర్చిదిద్దుతూ ఆలయ పరిసరాలలో జరుగుతున్న అభివృద్ధిపనులను చూపించి వివరించారు. ఆలయంలో భక్తులకు నిత్యం 700 మందికి అన్నదానం చేస్తున్నారనీ, భవిష్యత్‌లో మరింత మందికి విస్తృత పరుస్తూ శాశ్వత అన్నదాన మండపాన్ని నిర్మించే ఆలోచన చేస్తున్నారని వివరించారు. అదేవిధంగా ఆలయ ఆవరణలో గోశాల, స్వర్ణముఖీనదిలోని శివకేశవులకు మందిర నిర్మాణం, భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించే దిశగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. అనంతరం ఎన్.వి.రమణ మాట్లాడుతూ ఆలయ దర్శనానికి తనను ఇందుమౌళిరెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు తెలిపారు. ముక్కోటి దర్శనం భాగ్యం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలను అభినందించారు. ప్రధాన న్యాయమూర్తి రాక నేపథ్యంలో గ్రామానికి చెందిన సంజయ్‌కుమార్ రెడ్డి, సుభాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ఆలయం వద్ద సాదర స్వాగతం పలికారు.

## పారిశ్రామికవాడల ఏర్పాటుకు సహకరించండి: జిల్లా కలెక్టర్



వి.కోట, జూన్ 10 ప్రభాత వార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పారిశ్రామిక వాడల ఏర్పాటులో భాగంగా వి.కోటలో పరిశ్రమలు ఏర్పా టు చేసేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కోరారు. మండల పరిధిలోని ము ముదరం దొడ్డి పంచా యతీ పరిధిలో బుధవారం పారిశ్రామిక వాడల ఏర్పాటుకు రెవెన్యూ వారు గుర్తించిన భూములను పలమనేరు ఆర్డిఓ భవానీతో కలిసి వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం స్థానిక నేతలు, పారిశ్రామికవేత్తలు,రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపలమనేరు నియోజకవర్గంలో భాగమైన వి.కోట మూడు రాష్ట్రాల కూడలి ప్రాంతమైనందున పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఈ ప్రాంతానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.గతంలో ఇదే రెవెన్యూలో 29 ఎకరాలు భూములను పారిశ్రామిక వాడకు భూ సేకరణ చేసి రైతులకు నగదు చెల్లించడం జరిగిందన్నారు. దీనితోపాటు మరో 47.24 ఎకరాల భూములను పారిశ్రామిక వాడ అవసరాల మేరకు తీసుకోనున్నట్లు వారు తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా కొంతమంది రైతులు భూములు శాశ్వతంగా పోగొట్టుకుంటున్న తమకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం తక్కువని, నష్టపరిహారం పెంచి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఈ విషయంపై చర్చించి రైతులకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.స్థానిక ప్రజలు రైతులు పారిశ్రామిక వాడల ఏర్పాటుకు సహకరించాలని వారు ఈ సందర్భంగా కోరారు.వీరి వెంట ఏఎంసీ మాజీ ఛైర్మన్ రామచంద్ర నాయుడు,చిత్తూరు జిల్లా ఏపీఐఐసి అధికారులు,ఎంపీడీ ఓ వెంకటేశ్వర్లు,ఆర్ ఐ మోహన్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రేపు...వెన్నుపోటు ర్యాలీ

పులిచెర్ల, జూన్ 10 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చని కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గ కేంద్రాలలో వెన్నుపోటు ర్యాలీ నిర్వహిస్తున్నారని వైసిపి మండల పార్టీ అధ్యక్షులు నాధమునిరెడ్డి, ఎంపిపి సురేంద్రనాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ తేది శుక్రవారం ఉదయం 9:30 గంటలకు పుంగనూరులో శాసన సభ్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి సూచనలతో పుంగనూరు పాత బస్టాండు నుండి డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు వెన్నుపోటు ర్యాలీ చేయాలని తెలియజేసారు. అందువల్ల మన మండలం నుండి మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పంచాయతీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి వివిధ హోదాలలో ఉన్న మన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామ పంచాయితీ నుండి 30 మంది వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు హాజరు అయ్యేవిధంగా ఆయా గ్రామపంచాయతీ నాయకులు చొరవ తీసుకోవాలి మన మండలం నుండి 500 మంది హాజరుకావాలని కార్యాలయం నుండి ఆదేశించారన్నారు. ఈ నెల 11వ తేది పూర్తిచేసుకుని 12వ తేది శుక్రవారం ఈ ర్యాలీలో తప్పకుండా పాల్గొనాలని కోరారు.

# అంగరంగ వైభవంగా...పానగల్ గంగమ్మ జాతర



శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని పానగల్‌లో వెలసిన గంగమ్మ మూలస్థానం వద్ద బుధవారం జాతర సంబరాలు మిన్నుముట్టాయి. ఆధ్యాత్మిక చింతన వెల్లివిరుస్తున్న పుణ్యక్షేత్రంలో ధార్మిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంటుంది. బుధవారం పానగల్ జాతరలో ఎటు చూసినా భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. జాతర సంబరాలను నిర్వహించటంలో కమిటి నిర్వాహకులు వారి సిబ్బంది ప్రణాళికా బద్దంగా వ్యవహారించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయం సారెను అందించటం ప్రత్యేకతగా ఉంది. అయితే ఈ ఏడాది అలంకారాలు వేయి కళ్ళు అయినా చాలవన్నట్లు ఆకట్టుకున్నాయి. మంగళవారం రాత్రి స్థావరం వద్ద చక్కగా గంగమ్మ ఉత్సవ విగ్రహాన్ని అలంకరించారు. కన్నులు మిరుమిట్లు గొల్పు విధంగా అమ్మవారిని తీర్చి దిద్ది ముసుగు తీసి బలి సమర్పించారు. అక్కడ నుంచి పొన్నాలమ్మగుడి, రైల్వేస్టేషన్ వరకు ఊరేగింపు రాత్రంతా సాగింది. ఓ వైపు వర్షం కురుస్తున్నా యువతీ యువకులు, కమిటి నిర్వాహకులు లెక్క చేయక యువకులు గంగమ్మ ఊరేగింపు సందర్భంగా వివిధ వేషధారణలతో ప్రదర్శనలు జరిపారు.అమ్మవారు ఊరేగింపు జరిపి మొక్కులు తీర్చుకున్నారు.

**స్థావరం వద్ద మొక్కులు తీర్చుకున్న భక్తులు:**

పానగల్ గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టణానికి చెందిన కమిటి అధ్యక్షుడు సారె ఉభయదారులుగా అందజేశారు. సప్పరాన్ని తయారుచేయుటకు నిర్వాహకులు తమిళనాడు నుంచి ప్రత్యేక నిపుణుల్ని రప్పించారు. అలాగే అమ్మవారిని స్థానికంగా ఉన్న ఆలయంలో స్వామి అమ్మవార్లను అలంకరించే రాజేష్ సలహాతో ముస్తాబు చేశారు. రాత్రంతా నిర్ణీత ప్రాంతాల్లో పర్యటింపజేసిన గంగమ్మను ఉదయం 8గంటల ప్రాంతంలో స్థావరమైన గంగమ్మ తెట్టురాయి వద్ద ప్రతిష్టించారు. ఇక్కడ భక్తులు భారీ ఎత్తున మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచి ఆ ప్రాంతానికి చెందిన వారే కాకుండా శ్రీకాళహస్తికి చెందిన వారు కూడా భారీ ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకు న్నారు. జాతర సంబరాల నిర్వహణలో కమిటి అధ్యక్షుడు గుణశేఖర్, సభ్యులు వైస్ ఛైర్మెన్‌మునిశేఖర్, కమిటి సభ్యులు లీలా మోహన్, గణేష్, కుమార్, కార్తీక్, జయశంకర్, పుణ్యం ఢిల్లి బాబు, పాండ్య, తదితరుల పర్యవేక్షణలో జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. పోలీసులు రాత్రంతా గట్టి బందోబస్తును ఏర్పాటు చేసారు. బుధవారం రాత్రి అమ్మవారిని ఘనంగా నిమజ్జనమ్మ చేశారు.

## దక్షిణ కాళీమాత ఆలయంలో పూజలు



శ్రీకాళహస్తిరూరల్,జూన్ 10 ప్రభాతవార్త శ్రీకాళహస్తికి దక్షిణా వవెలసిన దక్షిణ కాళీమాత ఆలయంలో బుధవారం బొజ్జల బృందమ్మ మహిళా కార్యకర్తలతో కలసి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆమెకు వేడాం,మిట్ట కండ్రిగ గ్రామానికి చెందిన మహిళలు ఘనస్వాతం పలికారు. మహిమాన్వితమైన ఆలయంలో వెలసిన అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. శ్రీకాళహస్తి పరిపాలన సజావుగా సాగాలని, నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు.

## రాహుకేతుదోష పూజల్లో... చత్తీస్‌ఘడ్ మంత్రి



శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను బుధవారం చత్తీస్ ఘడ్ విద్యా,పారిశ్రామిక,శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి గజేంద్ర యాదవ్ జరిపించుకున్నారు. పూజల అనంతరం వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఏర్పాట్లును ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి టెంపుల్ ఇన్స్ పెక్టర్ ఆర్ సుబ్రమణ్యం రాజు, విఆర్ఓ శివకుమార్‌లు పర్యవేక్షించారు. వారితో పాటులైసన్ ఆఫీసర్ బాలాజి, ఎంఇఓలు ఉన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయ ఉద్యోగులకు యోగా సాధన



శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారులు, ఉద్యోగులు, అర్చకులు,సిబ్బంది యోగా సాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి ఆవరణలో చక్కటి ఏర్పాట్లుతో కార్యక్రమాలను ఆలయ ఇఓ బికె వెంకటేశులు పర్యవేక్షణలో నిర్వహించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పిలుపు మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ప్రపంచ వ్యాప్తంగా యోగాపై అవగాహన పెంపొందించుటకు, శారీరక మానసిక ఆరోగ్యానికి,భారతీయ సనాతన యోగా సంప్రదాయాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయటానికి ఈ నెల 21 వరకు యోగా సాధన కార్యక్రమాలు నిర్వమిస్తామని ఇఓ బికె వెంకటేశులు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఇఓ బికె వెంకటేశులు, డెప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ శ్రీనివాసరాజు, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఓలు లోకేష్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, హేమామాలిని, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు హరియాదవ్,వెంకటస్వామి, నాగభూషణం యాదవ్, ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, రఘుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో బిజెపి అధికార ప్రతినిధి

శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త: శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని బుధవారం బిజెపి జాతీయ అధికార ప్రతినిధి నుపూర్‌శర్మ కుటుంబసమేతంగా హాజరై ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో వేదపండితులతో స్వామి అమ్మవార్ల చిత్రపటాలను, తీర్థ ప్రసాదాలను అందించారు. ఏర్పాట్లును ఎఇఓలో లోకేష్, విద్యాసాగర్‌రెడ్డి,బిజెపి ప్రతినిధి చందు రాయల్ పర్యవేక్షించారు.

## నూతన కమిషనర్‌కు తెలుగు తమ్ముళ్ళు సత్కారం



శ్రీకాళహస్తి, జూన్ 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె.వి.కృష్ణారెడ్డిను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాక కార్యదర్శి నెమళ్లూరు బుజ్జి కలసినారు. ఆయనను దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నెమళ్లూరు బుజ్జి తాను ఇన్చార్జిగా ఉంటున్న 22వ వార్డు ఎన్టీఆర్ నగర్‌కు సంబంధించిన సమస్యలను కమిషనర్ దృష్టికి వినతి పత్రం రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు సభ్యులు మెదూరు శివకుమార్, చెంబేటీ బాలయ్య, రమేష్ బాబు, లోకేష్ తదితరులు ఉన్నారు.

## చేయూత పోస్టర్ ఆవిష్కరణ




శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న చేయూత కార్యక్రమం పోస్టర్‌ను తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అమెరికాకు చెందిన ఎల్ఎన్ ఫోర్ హ్యాండ్ ప్రాజెక్ట్ ఫౌండేషన్ సహకారంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్‌క్రాస్‌శాఖ మరియు రోటరీ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో కృత్రిమ చేతుల ఉచిత పంపిణీ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా ఛైర్మన్ శ్రీహరి రావు, వైస్ ఛైర్మన్ గుడ్లూరు మయూర్, కార్యదర్శి ప్రతీత్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బాలయ్య జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో బుధవారం ప్రముఖ సినీ నటులు హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుబ్బయ్య,పార్లమెంట్ పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ తో కలిసి ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దశదరాచారి,పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్య నాయుడు,రాష్ట్ర వన్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్విన్నల రవి,మండల పార్టీ అధ్యక్షులు ముని రాజా నాయుడు కృష్ణ యాదవ్,నాగరాజు నాయుడు,పార్టీ నాయకులు రమేష్,బాలాజీ రెడ్డి, పున్నారావు,ఉమేష్ రావు, జయచంద్ర నాయుడు రమేష్,లోకేశ్వరి కృష్ణవేణి పలువురు క్లస్టర్ యూనిట్ బూత్ కమిటీ గ్రామ కమిటీ పట్టణ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ ఖాన్ టైలర్‌కు నివాళి



శ్రీకాళహస్తి, జూన్ 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో సుపరిచయస్తులైన దర్జి సర్దార్ ఖాన్ బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు.ఆయన మృతికి వైకాపాకు చెందిన పవిత్రారెడ్డి వారి సహచరులతో కలసి నివాళులర్పించారు.ఆమెతో పాటు మైనారిటి సెల్ అధ్యక్షుడు పఠాన్‌ఫరీద్‌ఖాన్,గఫూర్ తదితరులున్నారు. అలాగే శ్రీకాళహస్తి టైలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తొట్టంబేడు బాలయ్య ఆధ్వర్యంలో సర్దార్ ఖాన్ ఆకస్మిక మృతిపట్ల టైలర్ సంఘం సభ్యులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ హాజరై సంఘం తరపున మృతుడి కుటుంబానికి అండగా రూ.10,016 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలూరు శ్రీనివాసులు రెడ్డి (7 స్టార్ టైలర్), ఉపాధ్యక్షులు పటాన్ మోలా, వెంకటముని, చెంగయ్య, రమేష్, వెల్సన్ టైలర్, వాసు, గోపి, రాంబాబు, ఎస్. వెంకటరామయ్య, రాము టైలర్ తదితరులు పాల్గొని స్వర్గీయ సర్దార్ ఖాన్‌కు శ్రద్ధాంజలి ఘటించారు.

## చిమ్మ చీకట్లో శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి, జూన్ 10 ప్రభాతవార్త: పట్టణంలోని బిపి అగ్రహారం లోని మూడు ప్రధాన వీధులు..తరచూ విద్యుత్ కోతకు గురవుతున్నాయి.ఈ ప్రాంతంలో "లో వోల్టేజ్" "హై వోల్టేజ్" విద్యుత్ సమస్య లో ఉన్నప్పటికీ త్వరలో సమస్యను పరిష్కరిస్తారులే అనుకుంటే సమస్య మరింత తీవ్రమైందని స్వయంగా విద్యుత్ అధికారులే వెల్లడించారు. ఇటీవలే ముందస్తు సమాచారం లేకుండానే ఏడు విద్యుత్ పోల్లు ఏర్పాటు కోసం ఉదయం నుండి రాత్రి పది గంటల వరకు విద్యుత్ నిలిపివేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కనెక్షన్లు ఇవ్వడంలో పొరపాట్లు జరిగినట్లు బాధితులు వాపోతున్నారు.

## గంగమ్మ సేవలో బృందమ్మ



శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త: పానగల్‌లో జరుగుతున్న గంగమ్మ జాతర సందర్భంగా పానగల్‌లోని తెట్టురాయి వద్ద వెలసిన అమ్మవారిని బొజ్జల బృందమ్మ వారి సహచరులతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గంగమ్మతల్లికి సారె సమర్పించారు. కమిటి నిర్వాహకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు.

## గంగమ్మకు సారె అందించిన పవిత్రమ్మ



శ్రీకాళహస్తి,జూన్ 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పానగల్‌లో నిర్వహించే జాతర సంబరాలు ప్రతి ఏడాది మున్నుముట్టేవి. గతంలో కన్నా ఈ ఏడాది గంగమ్మ జాతరకు భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. బుధవారం అమ్మవారి ఆలయం వద్దకు మాజీ శాసనసభ్యుని తనయ బియ్యపు పవిత్రారెడ్డి అమ్మవారిని దర్శించుకుని, సారె అందించారు. ఉత్సవంలో పాల్గొనటం అమ్మవారిని దర్శించుకోవటం తన అదృష్టమన్నారు. శ్రీకాళహస్తిలో ఏడాదిలో ఐదు నెలల్లో జాతరలు నిర్వహించటం ఇక్కడ గ్రామ దేవతల ప్రాధాన్యతకు నిదర్శనమని పవిత్రారెడ్డి వివరించారు. ఆమెకు అమ్మవారి ప్రసాదాల్ని అందించారు.

## వైజాగ్ స్టీల్ మృతులకు ప్రగాఢ సంతాపం



శ్రీకాళహస్తి, జూన్ 10 ప్రభాతవార్త: వైజాగ్ స్టీల్ ప్లాంట్ నందు మృతి చెందినటువంటి కార్మికుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నేతలు తలపా దామోదరంరెడ్డి ఆయన అనుచరులు బుధవారం ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మాట్లాడుతూ మరుగుతున్న స్టీల్ పడటంతో 9 మంది కార్మికులు సజీవ దహనం అయ్యారని మృతుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శంకర్, గిరీష్, దిలీప్, అరుణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చీకటి పాలన...అంతమై రెండేళ్ళు



శ్రీకాళహస్తి, జూన్ 10 ప్రభాతవార్త: భారత రాజ్యాంగం ప్రసాదించిన అపురూపమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి దూరం చేసి, పరదాల చాటున నల్ల జీవోల పాలన అందిస్తూ, ప్రశ్నించిన ప్రజాస్వామ్య వాదులపై అక్రమ కేసులతో విరుచుకుపడిన ఆర్థిక విధ్వంసానికి పర్యాయపదంగా నిలిచిన వైసిపి అధినేత జగన్ రెడ్డి యొక్క చీకటి పాలన అంతమై, రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభమై రెండేళ్ళు పూర్తి అయ్యిందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యం.ఉమేష్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, తిరుపతి పార్లమెంటు నాయకులు గంగనపల్లి రమేష్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## గరుడవాహనంపై శ్రీనివాసుని దివ్యదర్శనం

### పల్లకిపై వేణుగోపాలుని విహారం-కనులకు విందుగా కోలాటం



కార్వేటినగరం,జూన్ 10 ప్రభాతవార్త: కార్వేటినగరంలోని శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం గరుడవాహనంపై శ్రీనివాసుడు దివ్యదర్శనం ఇచ్చారు.సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపారు.ఆలయాన్ని శుద్ది చేశారు.ఉదయన 7.30గంటలకు పల్లకిపై మోహిని అవతారంలో భక్తులను కటాక్షించారు.స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు.స్వామివార్ల ముందు చెక్కభజనలు,కోలాటాలు కనులవిందుగా చేశారు.స్వామి వార్లకు అడుగడుగునా భక్తులు కర్పూరహారతులు అందించారు.భక్తులు గోవిందనామ స్మరణలతో స్వామివారిని దర్శించుకున్నారు.సాయంత్రం 7గంటలకు గరుడవాహనాన్ని శ్రీనివాసుడు అధిరోహించి భక్తులకు దివ్యదర్శనం భాగ్యం కల్పించారు. గరుడవాహనాన్ని తిలకించడానికి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ సూపరిడెంట్ శ్రీనివాసులురెడ్డి,ఇన్‌ఛార్జి టెంపుల్ ఇన్స్‌పెక్టర్ చెంగల్‌రాయులు, ఆలయ అర్చకులు,అధికారులు,భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.పక్కదారి పడుతున్న ప్రసాదం భక్తులకు మాత్రం ప్రసాదాలు అందడం లేదు కాని టిటిడి సిబ్బంది బంధువులు,స్నేహితులకు మాత్రం ప్రసాదం ప్యాకెట్ల రూపంలో చేరవేస్తున్నారు.సిబ్బంది అదేపనిగా ప్రసాదాలను ఇండ్లకు చేరవేస్తున్నారు. టిటిడి ఉన్నతాధికారులు ఈ విషయంపై తీవ్రంగా స్పదించాలని పలువురు కోరుతున్నారు.